## విలేఖరులు కావలెను

ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాల వ్యాప్తంగా " శ్రీ ప్రస్థానం దినపత్రికలో " పనిచేయుటకు జిల్లా స్టాఫర్లు, సిసి ఇంచార్జులు, మండల స్థాయి పాత్రికేయులు కావలెను. సమాజంలో జరిగే ప్రతి విషయాన్ని ప్రజల ముంగిటకు తీసుకెళ్లాలనే ఆసక్తి, అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఉంటుంది.

**పెరుమాళ్ళ వర ప్రసాద్**

సంప్రదించవలసిన నంబర్లు

**94916 28386 85220 22029**

**Land Line No : 08517 224194**



RNI Rgd NO : 2020/80757

www.sreeprasthanam.in

# శ్రీ ప్రస్థానం

మన దేశం..మన హక్కు

తెలుగు దినపత్రిక






కర్నూలు సంపుటి : 04 సంచిక : 07 శుక్రవారం 19-04-2024 పేజీలు :04 వెల:రూ.2.00


## ఉద్యమ కాలం నాటి కేసీఆర్‌ను మళ్లీ చూస్తారు..

### కేసీఆర్ కీలక వ్యాఖ్యలు..!

హైదరాబాద్ : రాబోయే రోజుల్లో ఉద్యమ కాలం నాటి కేసీఆర్‌ను మళ్లీ చూస్తారని బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ భవన్‌లో జరిగిన పార్టీ విస్తృతస్థాయి సమావేశంలో కేసీఆర్ పాల్గొని మాట్లాడారు.లోక్‌సభ ఎన్నికల



తర్వాత రాష్ట్రంలో రాజకీయం గందరగోళం ఏర్పడే అవకాశం ఉందన్నారు. ఏ రాజకీయ గందరగోళం జరిగినా బీఆర్ఎస్‌కే మేలు జరుగుతుంది. ఉద్యమకాలం నాటి కేసీఆర్‌ను మళ్లీ చూస్తారు. బస్సు యాత్ర రూట్ మ్యాప్ ఇవాళ ఖరారవుతుంది. కాంగ్రెస్‌పై తీవ్ర వ్యతిరేకత ప్రారంభమైంది.. రానున్న రోజులు మనవే. పార్లమెంట్‌లో మన గళం వినిపించాల్సిన అవసరం ఉంది. రైతు సమస్యలు అజెండాగా ప్రజల్లోకి విస్తృతంగా వెళ్లాలి. కొందరు నేతలు పార్టీని వీడి వెళ్లినంత మాత్రానా బీఆర్ఎస్‌కు నష్టం ఏమీ లేదు అని కేసీఆర్ స్పష్టం చేశారు.పార్లమెంట్ ఎన్నికల ప్రచారానికి అధినేత కేసీఆర్ సరికొత్త పంథా ఎంచుకున్నట్లు తెలుస్తోంది. ఎండిన పంట పొలాలను పరిశీలించడంతో పాటు రోడ్డు షోల్లో పాల్గొనాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. ఉదయం 11 గంటల వరకు పొలం బాట.. సాయంత్రం నుండి ఒక్కో పార్లమెంట్ నియోజకవర్గంలో 2-3 చోట్ల రోడ్డు షోలు, కార్నర్ మీటింగ్స్ నిర్వహించనున్నట్లు సమాచారం. సిద్దిపేట, వరంగల్‌లో లక్ష మందితో భారీ బహిరంగ సభలు నిర్వహించాలని ప్లాన్ చేసినట్లు తెలుస్తోంది.

## దేశ ప్రజలపై ఒకే భాష, ఒకే చరిత్రను రుద్దేందుకు కాషాయ పార్టీ కుట్ర : రాహుల్ గాంధీ

దేశ ప్రజలపై ఒకే చరిత్ర, ఒక జాతి, ఒకే భాషను రుద్దాలని బీజేపీ కోరుకుంటోందని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ దుయ్యబట్టారు. కేరళలోని కన్నూర్‌లో లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం జరిగిన ప్రచార ర్యాలీని ఉద్దేశించి మాట్లాడారు.భారత్ వైవిధ్యతను కాంగ్రెస్, యూడీఎఫ్ ఆమోదిస్తాయని, తాము భిన్న భాషలను, భిన్న




సంస్కృతులను, భిన్న చరిత్రను గౌరవిస్తామని చెప్పారు. దేశ ప్రజల భిన్నమైన భావాలను గుర్తెరిగి అంగీకరిస్తామని అన్నారు. ఉదాహరణకు కేరళ నుంచి మళయాళాన్ని తొలగిస్తే రాష్ట్రంలోని మహిళ తన పిల్లలకు ఈ భూమి గొప్పతనం గురించి ఎలా వివరించగలదని రాహుల్ ప్రశ్నించారు.అందుకే భిన్న భాషలు, సంస్కృతులు, చరిత్రను తాము ఆమోదిస్తామని వివరించారు. ఇందుకు విరుద్ధంగా కాషాయ పార్టీ భిన్న మతాలు, భాషలు, సంస్కృతుల మధ్య చిచ్చు రేపి రాజకీయ లబ్ధికి పాకులాడుతోందని విమర్శించారు.

## రాహుల్ గాంధీకి ధైర్యం లేదు: రాజ్‌నాథ్ సింగ్ కీలక వ్యాఖ్యలు

ఢిల్లీ: కాంగ్రెస్ అగ్రనేత 'రాహుల్ గాంధీ' అమేథీ నుంచి పోటీ చేస్తారనే వార్తలు పెద్దగా వినిపించాయి. ఎన్నికలు దగ్గరపడుతున్న వేళ ఇప్పటికి కూడా కాంగ్రెస్ తరపున అమేథీలో పోటీ చేసే అభ్యర్థి ఎవరనేది స్పష్టం కాలేదు.ప్రియాంక గాంధీ భర్త 'రాబర్ట్ వాద్రా' పోటీ చేయనున్నట్లు వార్తలు వెలుగులోకి వస్తున్నాయి. దీనిపైన కూడా ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు.2019లో అమేథీ లోక్‌సభ స్థానం నుంచి ఓటమి పాలైన రాహుల్ గాంధీకి ఈసారి అక్కడి నుంచి పోటీ చేసే ధైర్యం లేదని బీజేపీ సీనియర్ నేత రాజ్‌నాథ్ సింగ్ గురువారం కీలక వ్యాఖ్యలు చేశారు. అక్కడ ఓటమి చవిచూసిన తరువాత కేరళకు వలస వెళ్లారని సింగ్ చెప్పారు.పౌరసత్వ సవరణ చట్టం (సీఏఏ)పై ప్రజల్లో గందరగోళం సృష్టించేందుకు వామపక్షాలు, కాంగ్రెస్‌లు ప్రయత్నిస్తున్నాయని రాజ్‌నాథ్‌సింగ్ అన్నారు. సీఏఏ చట్టం వల్ల ఎవరి పౌరసత్వం ప్రభావితం కాబోదని సీనియర్ బీజేపీ నాయకుడు హామీ ఇచ్చారు.అంతరిక్ష రంగంలో దేశం సాధించిన విజయాలు మరియు భారతదేశపు మొట్టమొదటి మానవ అంతరిక్షయాన కార్యక్రమం అయిన గగన్‌యాన్ వంటి వివిధ రాబోయే ప్రాజెక్టులను కూడా ఆయన ప్రస్తావించారు. అనిల్ కె ఆంటోనీని ప్రశంసిస్తూ.. అతనికి ఓటు వేయాలని ప్రజలను కోరారు. కేరళలో లోక్‌సభ ఎన్నికలు ఏప్రిల్ 26న జరగనుండగా, జూన్ 4న ఫలితాలు వెలువడనున్నాయి.



# తెలంగాణలో రాజకీయ వేడి

### పరస్పర విమర్శలతో ఎదురుదాడి







హైదరాబాద్,ఏప్రిల్18 : తెలంగాణలో రాజకీయ సమీకరణాలు మారుతున్నాయి.కొత్తగా రాజకీయ పార్టీలు బలప్రదర్శనలతో ఎండాకాంలో వేడెక్కిస్తున్నాయి. ఎన్నికల కాలం కావడంతో ఓట్ల కోసం నేతలు ప్రజలను చేరుకుంటున్నారు. తమ పార్టీ విధానాలు చెబుతున్నారు. బిజెపి మోడీ ప్రధాని కావాలని కోరుకుంటోంది. కాంగ్రెస్ రాహుల్ ప్రధాని అవుతాడని అంటోంది. ఇరు పార్టీలు ఎవరికి వారు తమ పార్టీల ప్రత్యేకతను వివరిస్తూ ప్రచారంలో దూసుకుపోతున్నారు. బిజెపి అధ్యక్షుడు కిషన్ రెడ్డి తదితరుల ప్రచారం, .కాంగ్రెస్ , బిఆర్ఎస్ ప్రచారాలు కలసి రాజకీయ వేడి పుట్టిస్తున్నాయి. ఇంతకాలం బిఆర్ఎస్‌కు ప్రత్యామ్నాయం లేదనుకుంటున్న దశలో అనూహ్యంగాకాంగ్రెస్ దూసుకుని వచ్చి అధికారం చేజిక్కించు కుంది. దీంతో ఇప్పుడు తెలంగాణలో బిఆర్ఎస్ అవినీతి, అక్రమాలు, అధికార దుర్వినియోగం, ఫోన్ ట్యాపింగ్ ఒక్కొక్కటిగా బయటపడుతున్నాయి. రేవంత్ రెడ్డి సిఎం అయ్యాక మరింత వేడి రాజుకుంది. అనూహ్యంగా ఒక్కసారిగా దూసుకుని రావడంతో రాజకీయాలు మారుతున్నాయి. ఆయన తెలంగాణ ప్రజల పక్షాన పోరాడుతానని అంటున్నారు. అయితే తాజా రాజకీయాలు ఏ మేరకు ప్రజల అవసరాలను, ఆకాంక్షలను తీరుస్తాయన్నది అంచనా వేయాల్సి ఉంది. వీరి పోరుబాటులో రాజకీయ రణాలు తప్పప్రజల ఆకాంక్షలు మాత్రం తీరడంలేదు. ఇంతకాలం అధికార బిఆర్ఎస్‌కు తిరుగు లేకుండా పోయింది. దీనికితోడు బిజెపి కేవలం విమర్శలకే పరిమితం కావడం మినహా ప్రజలపై పెద్దగా ప్రభావశీలంగా పనిచేయలేక పోయింది. వారు ఎంతగా ప్రయత్నించినా కేంద్ర నిర్ణయాలతో ప్రజలు వ్యతిరేకతను చూపుతున్నారు. కెసిఆర్ మీద ఉన్న వ్యతిరేకతను క్యాష్ చేసుకునే ప్రతయ్నం తప్ప దేశంలో అధికారంలో ఉన్న పార్టీగా ప్రజలకు జరగుతున్న ప్రయోజనాలు కానరావడం లేదు. రేవంత్‌రెడ్డి సిఎం కావడంతో రాజకీయ ముఖచిత్రం మారిపోయింది. దీంతో కాంగ్రెస్ రాజకీయాల్లో అనూహ్య మార్పులు కనిపించ బోతున్నాయి. యువకుడైన రేవంతం పట్ల యూత్ అట్రాక్ట్ అవుతోంది. కాంగ్రెస్‌లో ఉన్న గ్రూపులు కూడా సద్దుమణిగాయి. గతంలో లాగా గోచీ గుంజే ప్రయత్నాలు ఆదిలోనే అడ్డుకట్ట వేస్తున్నారు. ఎందుకంటే మారుతున్న రాజకీయ పరిణామ క్రమంలో పార్టీని బలోపేతం చేయడం లక్ష్యంగా రేవంత్ సమీకరణాలను మార్చుకునే అవకాశం కనిపిస్తూ ఉంది. యూత్‌లో మంచి పాలోయింగ్ ఉండడం, మాస్ లీడర్‌గా పేరుండడం, మంచి వక్త కావడం ఆయనకు కలసి వచ్చే అవకాశంగా మారింది. అంతే గాకుండా కాంగ్రెస్‌ను వీడిని వారు సైతం వెనక్కి వచ్చేలా ప్రయత్నాలు సాగుతున్నాయి. కాంగ్రెస్ అసంతృప్తులు కూడా ఇప్పుడు రేవంత్‌ను అనుసరించడం తప్ప చేసేదేమీ లేదు. అలాగే వైఎస్ అభిమానులు కూడా రేవంత్ వెంటే ఉండడానికి ఇష్ట పడతారు. ఇకపోతే తెలంగాణ ఉద్యమంలో ముందువరసలో ఉన్న అనేకమంది ఉద్యమకారులు, యువత, నిరుద్యోగులు ఇప్పుడు రేవంత్‌కు జై కొడుతున్నారు. ఉద్యమ సమయంలో అందరినీ కదిలించిన ప్రొఫెసర్ కోదండరామ్ సైతం కాంగ్రెస్ పక్షంలో ఉన్నారు. దోపిడీ నుంచి రైతులకు రక్షణ కోసం కొత్త ఉద్యమానికి అందరూ ఏకం కావాలని కోదండరామ్ అంటున్నారు. ఇకపోతే తెలంగాణలో కెసిఆర్ రాజకీయ వ్యూహాలన్నీ ఎదరుతిరిగాయి. అధికారం కోల్పోవడంతో ఎదుటి పక్షాలను దునుమాడే లక్ష్యంతో బిఆర్ఎస్ గతంలో ఎప్పుడూ లేనంతగా దృష్టి సారించింది. పార్లమెంట్ ఎన్నికల్లో గెలుపు కోసం వ్యూహాత్మకంగా అడుగుల వేసేలా పార్టీ శ్రేణులను కెసిఆర్ దిశానిర్దేశం చేస్తున్నారు. రైతులకు మద్దతుగా నిలవడం వంటి నిర్ణయాలు కూడా రాజకీయంగా కలసివచ్చేవే. అయితే కెసిఆర్ ఇప్పుడు తాజా రాజకీయల నేపథ్యంలో మరోమారు చురుకుగా వ్యవహరించడం అవసరమని గుర్తించారు. తద్వారా జాతీయ రాజకీయాలపై ఫోకస్ పెడతారా లేదా అన్నది ఇప్పుడే చెప్పలేం.

## వివిప్యాట్లపై సుప్రీంకోర్టు తీర్పు రిజర్వ్

### ఇవిఎంల పనితీరుపై అపోహలు తొలగించాలి

### విచారణ సందర్భంగా ఇసికి సుప్రీం ఆదేశం

న్యూఢిల్లీ: ఇవిఎంల ద్వారా వేసే ఓట్లను, ఓటర్ వెరిఫైయబుల్ పపర్ ఆడిట్ ట్రయల్(వివిప్యాట్)తో 100 శాతం క్రాస్ చెక్ చేయాలని కోరుతూ దాఖలైన పిటిషన్లపై సుప్రీంకోర్టు గురువారం తన తీర్పును రిజర్వ్ చేసింది. ఈ పిటిషన్లపై ఎన్నికల కమిషన్ వాదనలు విన్న అనంతరం జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ దీపాంకర్ దత్తాలతో కూడిన ధర్మాసనం తన తీర్పును రిజర్వ్ చేసింది. అంతకుముందు దీనిపై ధర్మాసనం ఎదుట ఇరుపక్షాల న్యాయవాదులు తమ వాదనలు వినిపించారు. ఎన్నికల ప్రక్రియకు, ఇవిఎంలు, వివిప్యాట్‌ల పనితీరుకు సంబంధించి ఎటువంటి అపోహలకు అవకాశం ఇవ్వరాదని ఎన్నికల కమిషన్‌ను ధర్మాసనం ఆదేశించింది.వివిప్యాట్ స్లిప్పులను 100



శాతం లెక్కించాలని కోరుతూ దాఖలైన పిటిషన్‌పై విచారణ సందర్భంగా ఇవిఎంల ద్వారా నిర్వహించే ఓటింగ్, కౌంటింగ్ ప్రక్రియను సంపూర్ణంగా వివరించాలని ధర్మాసనం ఎన్నికల కమిషన్‌ను కోరింది. ఎన్నికల ప్రక్రియకు సంబంధించి నోర్టు లోపల, కోర్టు వెలుపల ఉన్నవారిలో అపోహలను మీరు కాని, ఎన్నికల కమిషన్ అధికారి కాని నివృత్తి చేయాలని ఇసి తరఫు న్యాయవాదిని న్యాయమూర్తులు కోరారు. ఎన్నికల ప్రక్రియ పవిత్రంగా ఉండాలని, ఊహించనిది ఏదో జరుగుతోందన్న అపోహలు ఎవరైనా తలెత్తకుండా చూడాల్సిన అవసరం ఉందని ధర్మాసనం పేర్కొంది. అభ్యర్థుల ప్రతినిధుల ప్రమేయం ఎలా ఉంటుంది..ట్యాంపరింగ్‌ని ఎలా నివారించవచ్చు సమగ్రంగా వివరించాలని డిప్యుటీ ఎన్నికల కమిషనర్ నితేష్ వ్యాస్‌ను ధర్మాసనం కోరింది.వివిప్యాట్లకు, ఇవిఎంలకు మధ్య లెక్కల్లో తేడా వస్తే పరిస్థితి ఏమిటని కూడా ధర్మాసనం ప్రశ్నించింది. తాను ఓటు వేశానన్న నమ్మకాన్ని ఓటరులో కల్పించడానికి వివిప్యాట్ స్లిప్‌ను ఓటరుకు ఇస్తే ప్రమాదమేమిటని ధర్మాసనం ప్రశ్నించింది. దీనికి ఆ అధికారి జవాబిస్తూ ఓట్ల గోప్యతపై ప్రభావం చూపుతుందని, ఉద్దేశపూర్వకంగా మోసం చేసే అవకాశం కూడా ఉందని చెప్పారు. దీనికి ధర్మాసనం స్పందిస్తూ కేరళలోని కాసర్‌గోడ్ జిల్లాలో ఇటీవల జరిగిన మాక్ పోల్ సందర్భంగా బిజెపి అభ్యర్థికి అదనంగా ఓట్లు వచ్చాయన్న ఆరోపణల గురించి తెలుసుకుని తమకు వివరణ ఇవ్వాలని ఇసి తరఫు న్యాయవాది మనీందర్ సింగ్‌ను కోర్టు ఆదేశించింది.కాగా..మాక్ పోల్ సందర్భంగా బిజెపి అభ్యర్థికి సంబంధించి ఇవిఎంలు, వివిప్యాట్లలో ఒక ఓటు అదనంగా వచ్చినట్లు వెలువడిన వార్తలను అసోసియేషన్ ఫర్ డెమోక్రటిక్ రిఫార్మ్ తరఫున హాజరైన న్యాయవాది ప్రశాంత్ భూషణ్ కోర్టుకు తెలిపారు. ఈ వార్తలను క్రాస్ చెక్ చేయాలని ధర్మాసనం ఇసి తరఫు న్యాయవాదిని కోరింది.

## రామ నవమి ఘర్షణలు 'ప్రీప్లాన్డ్' : మమతా బెనర్జీ



కోల్ కతా: పశ్చిమ బెంగాల్ లోని ముర్షిదాబాద్ జిల్లాలో జరిగిన శ్రీరామ నవమి ఘర్షణలు బిజెపి రెచ్చగొట్టినవేనని బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ అన్నారు. పైగా ఆ ఘర్షణలు 'ప్రీప్లాన్&ఢ' గా రూపొందించనవేనని ఆమె ఆరోపించారు.రాయ్ గంజ్ లోక్ సభ నియోజకవర్గంలో ఓ ఎన్నికల ర్యాలీలో ప్రసంగిస్తూ ఆమె ఘర్షణలకు ముందు ఓ పోలీస్ ఆఫీసర్ ను కూడా తొలగించారని పేర్కొన్నారు. ముర్షిదాబాద్ లో బిజెపి గూండాలు పోలీసులను సైతం ఉతికిపారేశారని అన్నారు.ఇదిలావుండగా పశ్చిమ బెంగాల్ లో ప్రతిపక్ష నాయకుడిగా ఉన్న సువేందు అధికారి ఘర్షణలకు కారణం మమతా బెనర్జీయే అన్నారు. ముర్షిదాబాద్ లో గురువారం ఊరేగింపు జరుగుతుండగా ఘర్షణలను మమతా బెనర్జీయే ప్రోత్సహించారని పేర్కొన్నారు. మమతా బెనర్జీ రెచ్చగొట్టే ప్రసంగాలే ఘర్షణలకు కారణమని కూడా ఆయన ఆరోపించారు.

## నామినేషన్ వేసిన అరుణ, ఈటల





హైదరాబాద్: మహబూబ్ నగర్ లోక్ సభ స్థానానికి బిజెపి అభ్యర్థి డికె అరుణ, మల్కాజ్ గిరి లోక్ సభ స్థానానికి బిజెపి అభ్యర్థి ఈటల రాజేందర్ నామినేషన్లు దాఖలు చేశారు. మహబూబ్ నగర్ కలెక్టరేట్ లో అరుణ నామివేషన్ వేశారు. డికె అరుణ్ నామినేసన్ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యుడు లక్ష్మణ్, బిజెపి నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు. మేడ్చల్ కలెక్టరేట్ లో ఈటల రాజేందర్ నామినేషన్ వేశారు. నాలుగో విడత ఎన్నికలకు గురువారం నుంచే నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమైంది. గురువారం ఉదయం 11 నుంచి మధ్యాహ్నాం 3 గంటల వరకు నామినేషన్లను స్వీకరిస్తారు. తెలంగాణలో మే 17న 17లోక్ సభ, ఒక అసెంబ్లీ స్థానానికి పోలింగ్ జరగనుంది. లోక్ సభ ఎన్నికలతో పాటు కంటోన్మెంట్ అసెంబ్లీ స్థానానికి ఉప ఎన్నిక జరగనుంది. ఈ రోజు నుంచి ప్రారంభమై ఈ నెల 25 వరకు నామినేషన్ల ప్రక్రియ జరుగుతుంది.

## జైల్లో కేజ్రీవాల్ కావాలనే అవి తింటున్నారు: కోర్టులో స్పష్టం చేసిన ఈడీ

ఢిల్లీ: లిక్కర్ పాలసీ కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) ఢిల్లీ ముఖ్యమంత్రిని అరెస్ట్ చేసింది.



మార్చి 21న అరెస్ట్ అయిన తరువాత మార్చి 28వ తేదీ వరకు అరవింద్ కేజ్రీవాల్‌ను ఈడీ కస్టడీకి అప్పగిస్తూ ఢిల్లీ సిటీ కోర్టు స్పెషల్ జడ్జి కావేరీ బవేజా ఉత్తర్వులు జారీ చేసింది.ఇటీవల షుగర్ లెవల్స్ పడిపోతున్నాయని.. క్రమం తప్పకుండా తనిఖీ చేసేందుకు వారానికి మూడుసార్లు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా తన రెగ్యులర్ డాక్టర్‌ను సంప్రదించేందుకు అనుమతి కావాలని కోరుతూ కోర్టులో దాఖలు చేసిన పిటిషన్‌లో పేర్కొన్నారు. అయితే ఇప్పుడు కేజ్రీవాల్ ఉద్దేశపూర్వకంగా మామిడిపండ్లు, స్వీట్లు తింటున్నారని, చక్కెరతో కూడిన టీ తాగుతున్నారని ఈడీ గురువారం ఢిల్లీ కోర్టుకు తెలిపింది.ఉద్దేశ్యపూర్వకంగానే స్వీట్స్ తిని షుగర్ లెవల్స్ పెంచుకుంటున్నారు.

శ్రీ ప్రస్థానం

సంపాదకీయం

# ఏళ్లలో 1000 శాతం పెరిగిన బిలీయనర్లు

భారతదేశం బ్రిటిష్ ఆర్థిక వ్యవస్థను దాటేసి ఐదో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరిస్తుందనీ, త్వరలో ఐదు ట్రిలియన్ డాలర్లకు చేరుకొని ప్రపంచంలోనే మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఉంటుందనీ, దేశంలో కుల రాజకీయాలు చేయొద్దని, మన దేశంలో ఉన్నది రెండే రెండు వర్గాలని ఒకటి పేదలు రెండవ వారు పేదలను ఉద్ధరించే వారని పదే పదే చెబుతున్నారు. దేశంలో పెరుగుతున్న జీడీపీ ఎవరి జేబుల్లోకి పోతున్నది. 2022 లో 22.6% జాతీయ ఆదాయం ఉన్నత ఆదాయ వర్గాల ఒకే ఒక్క శాతం దగ్గర ఉన్నది. 1951లో ఈ ఒక్క శాతం జనాభా దగ్గర ఉన్నది 11.5% మాత్రమే. 1980 నాటికి 6 శాతానికి తగ్గిపోయినది. ఇలా ఆదాయాలని లబ్ధి పొందిన వారెవరు. అదే విధంగా ఉన్నత ఆదాయ వర్గం 10 శాతం జనాభా చేతిలో 1951లో 36.7 శాతం కాగా 2022 నాటికి 57.7% పెరిగిపోయినది. ఇలా ఆదాయాలని దక్కించుకున్న వారు ఎవరు? ఉన్నత కులాలవారా? దీనికి భిన్నంగా 2022 లో 50 శాతం జనాభా చేతిలో జాతీయ ఆదాయం కేవలం 15 శాతం మాత్రమే ఉంది. అయితే 1951లో ఈ 50 శాతం జనాభా వాటా 20.6 గా ఉన్నది. ఇలా పేదలు నిరుపేదలుగా మారడం, మిలియనీర్లు బిలియనీర్లుగా మారడం మన దేశంలోనే జరుగుతున్నది. అయితే దేశంలో పరిస్థితులు దీనికి భిన్నంగా ఉన్నాయి. సమాజం కులాల పరంగా, మతాల పరంగా విడిపోయి దేశంలో 28 కోట్ల మంది ప్రజలు అర్ధాకలితోనూ, 21 కోట్ల మంది అనారోగ్యాలతోనూ, కోట్లాదిమంది నిరుద్యోగంతోనో ఉన్నారని అనేక ఆర్థిక నివేదికలు తెలియజేస్తున్నాయి. ఆరోగ్య మంత్రిత్వ శాఖ గణాంకాల ప్రకారం మహిళలు 80 శాతం మందికి రక్తహీనత, 30 శాతం మంది అవిద్యతో, 80 శాతం మంది స్త్రీలు ఎటువంటి నైపుణ్యాలు లేక అతి తక్కువ వేతనాలతో దేశంలో ఉన్నారు. ఇటీవలే అంతర్జాతీయ శ్రామిక సంస్థ నివేదిక ప్రకారం మన దేశంలో యువత 83 శాతం మంది ఎటువంటి ఉపాధి అవకాశాలు లేకుండా ఉన్నారు. దీన్ని బట్టి చూస్తే దేశంలో ఉద్యోగ ఉపాధి అవకాశాలు ఎంత దుర్భరంగా ఉన్నాయో బోధపడుతుంది. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వసూలు చేసే పన్నులు ఈ సదుపాయాలు ఎందుకు కల్పించలేక వాటిపై పెట్టుబడులు పెట్టలేకపోతున్నారో, తాము అధికారంలోకి వచ్చేందుకు ఉచిత పథకాలపై ఖర్చు చేస్తూ ప్రజలను ప్రలోభ పెడుతున్నారో తీసుకోవాల్సిన పరిస్థితి ఆసన్నమైనది. దేశంలో బ్రతుకుతెరువు లేక మన దేశ పౌరులు ప్రపంచ దేశాల్లో 3.7 కోట్ల మంది విదేశీ పౌరసత్వాన్ని తీసుకున్నారు. వీరందరూ ఉపాధి అవకాశాలు ఈ దేశంలో లేనందువలన వలస బాట పట్టిన వారే. ఈ వలస బాటలో మన దేశ కోటీశ్వరులు కూడా ఉన్నారు. 2013 -22 మధ్యకాలంలో 48,500 మంది కోటీశ్వరులు విదేశీ పౌరులుగా మారిపోయారు. మనదేశంలో నూతన ఆర్థిక సంస్కరణల పేరుతో ప్రభుత్వ రంగాలను ప్రైవేటీకరిస్తున్నారు. సరళీకరణ, ప్రైవేటీకరణ, ప్రపంచీకరణ వలన మన ఆర్థిక వ్యవస్థ స్వేచ్ఛా వాణిజ్య పోటీ మార్కెట్ నుంచి గుత్త పెట్టుబడిగా తర్వాత నేటి కార్పొరేటీకరణ వరకు ప్రభుత్వ మద్దతుతోనే కొనసాగుతూ పెట్టుబడిదారీ వ్యవస్థగా అభివృద్ధి చెందుతూ విస్తరిస్తూ ఉన్నది. ప్రపంచీకరణ తొలి రోజుల్లో భారత్‌లో పదిమంది కూడా లేని బిలినియర్ల సంఖ్య తాజా లెక్కల ప్రకారం 200కు చేరింది. ప్రభుత్వమంటే పెట్టుబడిదారీ వ్యవహారాలను చక్కబెట్టే యంత్రంగా మిగిలిపోవడం వల్లే నేడు దేశంలో పేదరికం, నిరుద్యోగం విలయతాండవం చేస్తున్నాయి. వెనుకబడిన కులాలు ఈ అభివృద్ధిలో పాలు పంచుకో లేనందు వలన పేదరికం, నిరుద్యోగం ప్రబలమైపోతున్నది. నేడు దేశంలో ఆదాయ అసమానతలు బ్రిటిష్ వలస పాలనలో కన్నా ఎక్కువగా ఉన్నాయని అంతర్జాతీయ ఆర్థిక సంస్థల నివేదికలు తెలియజేస్తున్నాయి. 2019లో మన ప్రధానమంత్రి మోడీ ప్రకారం దేశంలో రెండే రెండు కులాలు ఉన్నాయి. అవి పేదలు, రెండవది పేదలను అభివృద్ధి పరిచేవారు. అలా ఆనాడు అన్న ఆయన 2024 లో ఇప్పుడు దేశంలో నాలుగు కులాలు మాత్రమే ఉన్నాయి అవి ఒకటి స్త్రీలు, రెండు యువత, మూడు రైతులు, నాలుగు పేదలు అని అంటున్నారు. కులాల ద్వారా కులాల వలన కులాల చేత పాలన చేసే రాజకీయం వద్దంటున్నారు. పేదలను గుర్తించండి అని వారి అభివృద్ధికి పాటుపడాలని అంటున్నారు. దేశంలో ఎక్కువగా హింసకు గురవుతున్నది మహిళలే అని తద్వారా వారు ఆరోగ్యవంతమైన మానసిక స్థితి లేక నివాస సదుపాయాలు లేక నిరసించి పోతున్నారని అభిప్రాయపడ్డారు.

# దూరమౌతున్న కేడర్.!

## నిలబెట్టుకోనేదలా..?

హైదరాబాద్, వరంగల్, ఏప్రిల్ 18, బీఆర్ఎస్ పార్టీకి పునర్ వైభవం తీసుకొస్తామని అధిష్టానం పదేపదే చెబుతున్నా ఆ దిశగా అడుగు ముందుకు పడటం లేదు. పార్టీకి గ్రామ స్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు పూర్తిస్థాయి కమిటీలు లేవు.. జిల్లా కేంద్రాల్లో పార్టీ కార్యాలయాలు నిర్మించినా కేడర్‌కు శిక్షణ కార్యక్రమాలు చేపట్ట లేదు. దీంతో పార్టీ కార్యాలయాలన్నీ నిరూపయోగంగానే మారాయని పార్టీ నేతలే ఆరోపిస్తున్నారు. కేసీఆర్ పదేళ్లు అధికారంలో ఉన్నప్పటికీ పార్టీ నిర్మాణంపై దృష్టిసారించలేదు. గ్రామస్థాయి నుంచి బలోపేతం చేయలేదు. దీంతో అధికారం కోల్పోగానే గ్రామస్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు నేతలంతా ఇతర పార్టీల్లోకి వలస వెళ్తున్నారు. దీంతో గ్రామస్థాయిలో పార్టీ ఖాళీ అవుతుంది. దీనిని నివారించేందుకు గ్రామస్థాయి నుంచి కమిటీలు, అనుబంధ కమిటీలు వేసి, శిక్షణ కార్యక్రమాలు చేపడితేనే పార్టీ బలోపేతంతో పాటు పునర్ నిర్మాణం జరిగి పార్టీ మనుగడ ఉంటుందని, లేకుంటే కష్టమేనని పార్టీ నేతలే అభిప్రాయపడుతున్నారు. అయితే పార్టీ అధినేత కేసీఆర్ పార్టీ పటిష్టతకు ఎలాంటి చర్యలు తీసుకుంటారనేది సర్వత్రా ఆసక్తి నెలకొంది బీఆర్ఎస్ పార్టీని 2001లో స్థాపించారు. నాటి నుంచి 2014వరకు ప్రత్యేక రాష్ట్రం కోసం ఉద్యమాన్ని కొనసాగించింది. రాష్ట్రం ఏర్పడిన తర్వాత అధికారంలోకి వచ్చింది. కానీ ఏనాడూ కూడా పార్టీ కేడర్ కు శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేయలేదని పార్టీ నేతలే పేర్కొన్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత ఇతర పార్టీల నుంచి వచ్చినవారు... పార్టీలో ఉన్నవారితో కలిసి గ్రామస్థాయిలో బలంగా ఉన్నామని చెప్పారు. రెండేళ్ల క్రితం పార్టీ సభ్యత్వాలు సైతం చేసి అత్యధిక సభ్యత్వాలు ఉన్నపార్టీ బీఆర్ఎస్ అని పార్టీ అధినేత కేసీఆర్ పేర్కొన్నారు. కానీ పార్టీ పటిష్టతపై మాత్రం దృష్టిసారించలేదు. గ్రామశాఖ అధ్యక్షుడిని మాత్రమే నియమించి పూర్తి స్థాయి కమిటీలతో పాటు అనుబంధ కమిటీలను సైతం నియమించలేదని పార్టీ నేతలు అభిప్రాయపడుతున్నారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలోనూ అన్ని గ్రామాల్లో కమిటీలు వేయాలని, సోషల్ మీడియా కమిటీని సైతం నియమించి యాక్టీవ్ గా పార్టీ కార్యక్రమాలు నిర్వహించాలని పార్టీ ఆదేశాలు ఇచ్చినప్పటికీ ఆదిశగా చర్యలు చేపట్టలేదని సమాచారం. అదే విధంగా మండల, నియోజకవర్గ కమిటీలు కూడా లేవు. అదే విధంగా జిల్లా కమిటీ అధ్యక్షులను మాత్రమే నియమించారు. పూర్తి జిల్లా కమిటీలతో పాటు అనుబంధసంఘాల కమిటీలు వేయలేదు. గతంలో వేసిన కమిటీలే ఇంకా కొనసాగుతున్నాయి. మరోవైపు గ్రామస్థాయి నుంచి పార్టీలో గ్రూపులు ఉన్నాయి. ఎమ్మెల్యేకు అనుకూలంగా, మొదటి నుంచి పనిచేస్తున్న వారు మరోవర్గంగా ఉన్నారు. ఎమ్మెల్యే అనుకూలవర్గానికే గ్రామకమిటీ అధ్యక్షుడిగా నియమించడంతో మిగతావారంతా గుర్రుగా ఉండటంతో కొన్ని కమిటీలను వేయలేదని సమాచారం. ఇదే పరిస్థితి నియోజకవర్గ, జిల్లా స్థాయిలో కొనసాగుతోంది. ఆ గ్రూపులే అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ ఓటమికి కారణమైందని పార్టీ నేతలు పేర్కొంటున్నారు. అసెంబ్లీ ఎన్నికలకు ముందు బీఆర్ఎస్ నూతన రాష్ట్ర కమిటీ కూర్పుపై కసరత్తు ప్రారంభించినప్పటికీ ఎవరికైనా కమిటీలో అవకాశం రాకపోతే వ్యతిరేకత వస్తుందని భావించి వెనక్కి తగ్గినట్లు సమాచారం. ప్రస్తుతం రాష్ట్ర కమిటీలో 67 మంది సభ్యులతో జంబో కమిటీ ఉంది. ఆ కమిటీలో ఎంపీ, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో పాటు కీలక సీనియర్ నేతలకు మాత్రమే అవకాశం కల్పించారు. పార్టీ అధ్యక్షుడు, కార్యనిర్వాహక అధ్యక్షుడితో సహా 20 మంది ప్రధాన కార్యదర్శులు, 33 మంది కార్యదర్శులు, 12 మంది సంయుక్త కార్యదర్శులున్నారు. ఆ కమిటీలో సెక్రటరీ జనరల్‌గా పనిచేసిన కేకే పార్టీ మారారు. సీనియర్ నేతలు మంద జగన్నాథం, కడియం శ్రీహరి, మధన్ రెడ్డి, పి.రాములు, బీబీపాటిల్, కూచుకుళ్ల దామోదర్ రెడ్డి ఇలా పలువురు రాష్ట్రకమిటీలో ఉండగా ప్రస్తుతం వారంతా పార్టీ మారారు. నూతనంగా కమిటీని వేస్తే తమకు చోటుదక్కుతుందని పలువురు ఆశిస్తున్నారు. కానీ ఆదిశగా చర్యలు చేపడుతారో... లేదో చూడాలి. పార్టీ కేడర్‌ను ఎప్పటికప్పుడు యాక్టీవ్ చేసేందుకు పార్టీ అధిష్టానం అన్ని జిల్లా కేంద్రాల్లో పార్టీ కార్యాల యాలను నిర్మించింది. నియోజకవ ర్గాల వారీగా నేతలకు సమీక్షా సమా వేశాలు నిర్వహిస్తామని పేర్కొంది. నిర్మించిన కార్యాలయాలు నిరూప యోగంగా మారాయి. శిక్షణ మాటల కే పరిమితం అయింది. పార్టీ కేడర్‌కు మార్గనిర్దేశం చేసే నాయకుడే కరువ య్యారని, పార్టీ ఏం చేపడుతుందో అర్ధం కావడం లేదని, మనోధైర్యం నింపే పార్టీ నేత కరువయ్యారని పలువురు అభిప్రాయపడుతున్నారు. పార్లమెంట్ సన్నాహక సమావేశాలు కూడా పార్టీ కార్యాలయాల్లో కాకుండా ఫంక్షన్ హాళ్లలో నిర్వహిస్తుండటం శోచనీయం.

# తమిళనాడులోనే రాహుల్ కి మద్దతు...

## దేశవ్యాప్తంగ మోడీనే కోరుకుంటున్న జనం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 18 (న్యూస్ పల్స్) 2024 లోక్‌సభ ఎన్నికల తేదీ ప్రకటించగానే ఈసారి ఏ పార్టీ అధికారంలోకి వస్తుంది? ఎవరు ఓడిపోతారు అనే ఊహాగానాలు మొదలయ్యాయి. ఇంతలో డెయిలీ హంట్ ఒక సర్వే నిర్వహించింది. ఓ వైపు అన్ని రాజకీయ పార్టీలు, అభ్యర్థులు తామే గెలుస్తామని ధీమా వ్యక్తం చేస్తుంటే, మరోవైపు ఏ పార్టీ అధికారంలోకి రావాలి, తాము ఎన్నికునే అభ్యర్థి ఎవరు అన్న దానిపై జనం కూడా లెక్కలేసుకుంటున్నారు. ప్రజల నాడిని తెలుసుకునేందుకు ప్రయత్నించింది. ఇందుకోసం 11 భాషా ప్రాతిపదికన దాదాపు 77 లక్షల మందిని ఇంటర్వ్యూ చేశారు. వీరందరినీ వివిధ రకాల ప్రశ్నలు అడిగారు. దాని ఆధారంగా ఒక నివేదికను రూపొందించారు. రాష్ట్రాల వారీగా గణాంకాలను పరిశీలిస్తే ఉత్తరప్రదేశ్, ఢిల్లీ, మహారాష్ట్ర, తెలంగాణ, పశ్చిమ బెంగాల్, గుజరాత్, బీహార్, మధ్యప్రదేశ్, ఆంధ్రప్రదేశ్, ఒడిశా, కేరళ, హర్యానా వంటి చాలా రాష్ట్రాలు నరేంద్ర మోదీని ప్రధానిగా కోరుకుంటున్నాయి. అదే సమయంలో రాహుల్ గాంధీ ప్రధాని కావాలని తమిళనాడు ప్రజలు కోరుకుంటున్నారు. ఆయనను 44.1 శాతం మంది ప్రజలు ఎన్నుకున్నారు. 43.2 శాతం మంది ప్రజలు నరేంద్ర మోదీతో ఏకీభవిస్తున్నారుదేశంలో మళ్లీ నరేంద్ర మోదీ ప్రభుత్వమే ఏర్పడుతుందని సర్వేలో 64 శాతం మంది విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ సర్వే ప్రకారం దేశ తదుపరి ప్రధానమంత్రి పదవికి ప్రధానమంత్రి నరేంద్రమోదీ అత్యంత ప్రాధాన్యతనిస్తున్నారు. 64 శాతం మంది ప్రజలు ప్రధాని పదవికి ప్రధాని మోదీని ఇష్టపడగా, 21.8 శాతం మంది కాంగ్రెస్ ముఖ్యనేత రాహుల్ గాంధీకి ప్రాధాన్యత ఇచ్చారు. ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్‌కు 4.3 శాతం, పశ్చిమ బెంగాల్‌కు చెందిన మమతా బెనర్జీకి 1.3 శాతం, ఇతరులకు 8 శాతం ఓట్లు వచ్చాయి. 64 శాతం మంది ప్రజలు దేశంలో మరోసారి బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం ఏర్పడుతుందని నమ్మకంగా ఉన్నారని, బీజేపీ గెలుస్తుందని చెప్పారు . ఈసారి కూడా దేశంలోని చాలా ప్రాంతాల్లో బీజేపీ వ్యతిరేకతను తుడిచిపెట్టేస్తుంది. కర్ణాటకలో 72 శాతం మంది ప్రజలు 2024లో ఎన్డీయే గెలుస్తుందని సర్వేలో తేలింది. కేవలం 20 శాతం మంది మాత్రమే భారత కూటమిని విజయపథంలో నడిపించారు. అలాగే మహారాష్ట్రలో 58 శాతం మంది బీజేపీకి అనుకూలంగా, 33 శాతం మంది భారత కూటమికి అనుకూలంగా తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. తమిళనాడులో ఈ సంఖ్య 50-50గా ఉంది. రెండు కూటములకు 45 శాతం ఓట్లు వస్తాయి. తెలంగాణ, పశ్చిమ బెంగాల్, ఢిల్లీ, ఆంధ్రప్రదేశ్, రాజస్థాన్, మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్‌లలో 65 శాతానికి పైగా ఎన్‌డీఏకు అనుకూలంగా తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేయగా, 25 శాతానికి పైగా భారత కూటమికి అనుకూలంగా ఉన్నారు. ఒడిశాలో బీజేపీ గెలుస్తుందని అన్నారు. సర్వేలో, ఒడిశాలో అత్యధికంగా 74 శాతం మంది ఎన్‌డీఏ కూటమికి అనుకూలంగా ఉన్నారు. ఈ ఎన్నికల్లో భారత కూటమి విజయం సాధిస్తుందని రాష్ట్రంలో కేవలం 10 శాతం మంది మాత్రమే విశ్వసిస్తున్నారు. ఈ సర్వేలో బీజేపీకి ఢిల్లీ ప్రజల స్పందన అంతగా లేదు. ఢిల్లీలో మొత్తం 7 సీట్లు గెలుస్తామని చెబుతున్న బీజేపీకి 68 శాతం మంది మాత్రమే సానుకూల అభిప్రాయాన్ని వ్యక్తం చేయగా, 23 శాతం మంది బీజేపీకి వ్యతిరేకంగా తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. యూత్ ఫస్ట్ చాయిస్ పీఎం మోదీ సర్వే ప్రకారం 45 ఏళ్లు పైబడిన వారిలో 73 శాతం మంది నరేంద్ర మోదీ మళ్లీ ప్రధాని కుర్చీలో కూర్చోవాలని కోరుకుంటున్నారు. అదే సమయంలో 18 ఏళ్ల లోపు వారిలో 70 శాతం మంది మోదీ ప్రధాని కావాలని కోరుకుంటున్నారు. మనం ఉద్యోగుల గురించి మాట్లాడితే, 71 శాతం మంది నరేంద్ర మోదీని కోరుకుంటున్నారు. అయితే 72 శాతం మంది రిటైర్డ్ వ్యక్తులు మోదీని మళ్లీ ప్రధాని కావాలని కోరుకుంటున్నారు. ఆర్థికాభివృద్ధిలో మోదీ ప్రభుత్వం ఎంత ప్రభావవంతంగా ఉంది? అన్న విషయంలో.. మోదీ ప్రభుత్వ హయాంలో దేశ ఆర్థిక ప్రగతి మెరుగ్గా ఉందని డెయిలీహంట్ సర్వేలో 60 శాతం మంది అంగీకరించారు. మోదీ ప్రభుత్వం దేశ ఆర్థిక వ్యవస్థను చక్కగా నిర్వహించిందని 53 శాతం మంది అభిప్రాయపడ్డారు. అయితే, 21 శాతం మంది తాము మరింత మెరుగ్గా చేయగలిగామని చెప్పారు. ఇందులో కొత్తేమీ లేదని కొందరు అంటున్నారు. మోదీ ప్రభుత్వ హయాంలో దేశ ఆర్థిక ప్రగతిపై 60 శాతం మంది ప్రజలు సంతృప్తిగా ఉన్నారు. అదే సమయంలో 22 శాతం మంది ప్రజలు కూడా అసంతృప్తి వ్యక్తం చేశారు. డైలీహంట్ ప్రాంతాల వారీగా సర్వే కూడా నిర్వహించింది. ఇందులో మోదీ ప్రభుత్వ ఆర్థిక విధానాల వల్ల దేశంలోని ఏ ప్రాంతం ప్రభావితమైందో తెలుసుకునే ప్రయత్నం చేశారు. ప్రతిస్పందనగా, 64 శాతం ఉత్తర భారతీయులు సంతోషంగా ఉన్నారు. తూర్పు, పశ్చిమ భారతదేశంలో కూడా దాదాపు 63 శాతం మంది సంతోషం వ్యక్తం చేశారు. అయితే, దక్షిణ భారతీయులు తక్కువ సంతృప్తితో ఉన్నారు కేవలం 55 శాతం మంది మాత్రమే అనుకూలత వ్యక్తం చేశారు. అదేవిధంగా ప్రధాని మోదీ ఆర్థిక విధానాలపై 64 శాతం మంది విద్యార్థులు సంతృప్తిగా ఉన్నారు. రిటైరైన వారిలో 63 శాతం, ఉద్యోగులు 61 శాతం, వ్యాపారులు 55 శాతం, గృహిణుల్లో 54 శాతం మంది సంతృప్తి వ్యక్తం చేశారు. డైలీహంట్ నిర్వహించిన వయసుల వారీగా నిర్వహించిన సర్వేలో 18 ఏళ్లలోపు వారిలో 67 శాతం మంది మోదీ ప్రభుత్వ ఆర్థిక విధానాలు బాగున్నాయని చెప్పారు. అదేవిధంగా 45 ఏళ్లు పైబడిన వారిలో 65 శాతం

మంది కూడా సంతృప్తి వ్యక్తం చేశారు. అయితే 18 నుంచి 24 ఏళ్ల మధ్య వయసున్న వారిలో 57 శాతం మంది మోదీ ప్రభుత్వ ఆర్థిక విధానాలు బాగున్నాయని వివరించారు. విదేశాంగ విధాన విషయాల్లో మోదీ ప్రభుత్వ పనితీరు ఎలా ఉంది? గత కొన్ని సంవత్సరాలుగా గ్లోబల్ సవాళ్లు పెరిగాయి. కరోనా మహమ్మారి కాకుండా, రష్యా-ఉక్రెయిన్ యుద్ధం, ఇజ్రాయెల్-హమాస్ యుద్ధంతో సహా అనేక ప్రధాన ప్రపంచ సవాళు ఉద్భవించాయి. వీటన్నింటి నడుమ నరేంద్ర మోదీ ప్రభుత్వ గ్లోబల్ పాలసీపై జరిపిన సర్వే ద్వారా విదేశాంగ విధానంలో ప్రభుత్వం ఎంతవరకు విజయం సాధించిందో తెలుసుకునే ప్రయత్నం జరిగింది. మోదీ ప్రభుత్వం చాలా బాగుందని 64 శాతం మంది అభివర్ణించగా, 14.5 శాతం మంది విదేశాంగ విధానం బాగుండేదని అభిప్రాయపడ్డారు. దాదాపు 11 శాతం మంది ఈ అంశంపై తటస్థంగా ఉన్నారు. వృత్తి ప్రాతిపదికన మోదీ ప్రభుత్వం అనుసరిస్తున్న విదేశాంగ విధానంతో ఏ తరగతికి కోపం ఎక్కువ, ఏ తరగతి సంతోషంగా ఉంది ? అన్న విషయానికి వస్తే, 60 శాతానికి పైగా ఉద్యోగుల, వ్యాపారులు, విద్యార్థులు, పదవీ విరమణ పొందిన వర్గాలు మోదీ ప్రభుత్వ విదేశాంగ విధానం పట్ల సంతృప్తి చెందారు. అయినప్పటికీ గృహిణులు ఈ విషయంలో కొంచెం అసంతృప్తి చెందారు. ఈ వర్గంలో దాదాపు 58 శాతం మంది మాత్రమే ప్రభుత్వ విదేశాంగ విధానం మంచిదని భావిస్తున్నారు. సర్వే ద్వారా ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల పట్ల ప్రజలు ఎంత సంతోషంగా ఉన్నారో తెలుసుకునే ప్రయత్నం కూడా చేశారు. సర్వేలో దాదాపు 54 శాతం మంది ప్రజలు మోదీ ప్రభుత్వం పట్ల చాలా సంతోషంగా ఉండగా, దాదాపు 25 శాతం మంది ప్రభుత్వం పట్ల సంతోషంగా లేరు. ఈ అంశంపై 15 మందికి పైగా తటస్థంగా ఉన్నారు.

# గ్రేటర్‌లో బీఆర్ఎస్‌కు మరో నేత రాజీనామా

మేడ్చల్: తెలంగాణ అసెంబ్లీ? ఎన్నికల్లో ఓటమిపాలై అధికారంలో కోల్పోయిన బీఆర్ఎస్ పార్టీ నుంచి పలువురు నేతలు అధికార కాంగ్రెస్ పార్టీ, బీజేపీలోకి క్యూ కడుతున్నారు. అయితే తాజాగా మరో నేత బీఆర్ఎస్ పార్టీకి గుడ్‌బై చెప్పారు. ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసినట్లు ప్రటించారు. మాజీ సీఎం, బీఆర్ఎస్ చీఫ్ కేసీఆర్‌కు తన రాజీనామా లేఖ పంపారు సుభాష్ రెడ్డి. లోక్‌సభ ఎన్నికల్లో భాగంగా మల్కాజ్‌గిరి బీజేపీ ఎంపీ అభ్యర్థిగా బరిలో ఉన్న మాజీ మంత్రి ఈటల రాజేందర్‌కు మద్దతు ఇవ్వనున్నట్లు బేతి సుభాష్ రెడ్డి లేఖలో పేర్కొన్నారు. లోక్‌సభ ఎన్నికల వేళ పలువరు కీలక నేతలు బీఆర్ఎస్‌ను వీడటం ఆ పార్టీని ఆందోళనకు గురిచేస్తోంది. ఇప్పటికే స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నగేందర్ ఇటీవల బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసిన విషయం తెలిసిందే.

# జర జాగ్రత్త.. తెలంగాణలో ఉష్ణోగ్రతలు మరింత పెరిగే అవకాశం : వాతావరణ శాఖ



హైదరాబాద్ : తెలంగాణలో గురు, శుక్రవారాల్లో కొన్ని జిల్లాల్లో అక్కడక్కడ వడగాల్పులు వీచే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. కొన్ని జిల్లాల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు 2 నుంచి 3 డిగ్రీల వరకు పెరిగే అవకాశం ఉన్నట్లు పేర్కొంది. రాగల మూడు రోజులు కొన్ని జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపారు. శనివారం ఉరుములు, మెరుపులతో పాటు గంటకు 30 నుంచి 40 కి.మీ. వేగంతో ఈదురు గాలులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు పడొచ్చని వాతావరణ కేంద్రం తెలిపింది. నిన్న మన్నార్ గల్ఫ్ నుఎంచి దక్షిణ తెలంగాణ వరకు సగటు సముద్ర మట్టానికి 1.5 కి.మీ. ఎత్తులో కొనసాగిన ద్రోణి.. గురువారం కోమరిన్ ప్రాంతం నుంచి అంతర్గత తమిళనాడు, రాయలసీమ మీదుగా దక్షిణ తెలంగాణ వరకు సగటు సముద్ర మట్టానికి 0.9 కి.మీ. ఎత్తులో కొనసాగుతోందని వాతావరణ శాఖ తెలిపింది.

# పరీక్ష సరిగా రాయలేదని విద్యార్థికి వాతలు వచ్చేలా కొట్టిన ఉపాధ్యాయుడు



హైదరాబాద్ : పరీక్ష సరిగా రాయలేదని విద్యార్థిని ఒంటిపై వాతలు వచ్చేలాఓ ఉపాధ్యాయుడు చితకబాదాడు. ఈ అమానవీయ సంఘటన నల్లగొండ జిల్లా చింతపల్లి మండల కేంద్రంలోని మాతశ్రీ పాఠశాలలో చోటుచేసుకుంది. పాఠశాలలో 5వ తరగతి చదువుతున్న బొడ్డుపల్లి త్రిశూల్ తెలుగు పరీక్ష సరిగా రాయలేదన్న కారణంతో ఉపాధ్యాయుడు కర్రతో కొట్టడంతో బాలుడి ఒంటిపై వాతలు పడ్డాయి. గమనించిన బాలుడి తాత ప్రిన్సిపాల్‌కు ఫిర్యాదు చేశారు. స్పందించిన ప్రిన్సిపాల్ సంబంధిత ఉపాధ్యాయుడిని విధుల్లో నుంచి తొలగించినట్టు తెలిపారు. ఇలాంటి ఘటనలు పునారవృతం కాకుండా చూసుకుంటామని తెలిపారు.

# ముళ్ల పొదల్లోకి దూసుకెళ్లిన ఆర్టీసీ బస్సు..

## కామారెడ్డి జిల్లాలో ఘటన

హైదరాబాద్ : ఓ ఆర్టీసీ బస్సు అదుపుతప్పి ముళ్ల పొదల్లోకి దూసుకెళ్లిన సంఘటన కామారెడ్డి జిల్లాలో గురువారం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. ఆర్టీసీ బస్సు బాన్సువాడ నుంచి పిట్లం వస్తుండగా కుర్తిగేట్ సమీపంలో ఎదురుగా వస్తున్న లారీని తప్పించబోయి రోడ్డు పక్కన ఉన్న ముళ్ల పొదల్లోకి దూసుకెళ్లింది. ఈ ఘటనలో ప్రయాణికులంతా సురక్షితంగా బయటపడ్డారు. తృటిలో పెను ప్రమాదం తప్పడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు.



# పార్టీలో చేరికల చిచ్చు.. ఎమ్మెల్యే మేఘారెడ్డిపై దాడికి యత్నం

వనపర్తి కాంగ్రెస్ ఎమ్మెల్యే మేఘారెడ్డిపై సొంతపార్టీ నాయకులే పెట్రోల్‌తో దాడికి యత్నించడం కలకలం రేపింది. బీఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్‌లో పలువురు చేరడంతో ఆ పార్టీ సీనియర్ నేత చిన్నారెడ్డి వర్గీయులు హల్‌చల్ చేశారు. చేరికలను నిరసిస్తూ తాడిపర్తి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ గణేష్ గౌడ్, తన అనుచరులతో కలిసి ఎమ్మెల్యే మేఘారెడ్డి ఇంటి వద్ద ఆందోళన చేపట్టారు. ఈ క్రమంలో గణేష్ గౌడ్ తన ఒంటిపై పెట్రోల్ పోసుకోవడమే కాకుండా.. చేరికలపై మాట్లాడుతున్న ఎమ్మెల్యే మేఘారెడ్డిపై పెట్రోల్‌తో దాడికి ప్రయత్నించి నానా హంగామా సృష్టించారు. సమాచారం అందుకున్న పోలీసులు ఆందోళన కారులను చెదరగొట్టారు. చిన్నారెడ్డి ఇలాంటి చిల్లర రాజకీయాలు మానుకోవాలని మేఘారెడ్డి వర్గీయులు హెచ్చరించారు. కాంగ్రెస్ ఎమ్మెల్యే మేఘారెడ్డిపై పెట్రోల్‌తో దాడికి ప్రయత్నించిన కాంగ్రెస్ నాయకులుకాంగ్రెస్ పార్టీలో చేరికలపై మాట్లాడుతున్న వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డిపై పెట్రోల్‌తో దాడికి ప్రయత్నించిన తాడిపర్తి గ్రామానికి చెందిన చిన్నారెడ్డి వర్గీయుడు గణేష్ గౌడ్ అనుచరులు.








## హిట్టు హీరోయిన్ జోరు తగ్గిందేంటి..?



మలయాళంలో ఆల్రెడీ పాపులర్ అయిన సంయుక్త మీనన్ తెలుగులో భీంలా నాయక్ సినిమాతో ఎంట్రీ ఇచ్చింది. ఆ సినిమాలో రానా కి జోడీగా ఇచ్చిన చిన్న పాత్రలో కూడా అమ్మడు మెప్పించింది. ఆ తర్వాత కళ్యాణ్ రామ్ బింబిసార సినిమాలో ఛాన్స్ అందుకున్న సంయుక్త ఆ మూవీతో కూడా హిట్ అందుకుంది. నటించిన రెండు సినిమాలు హిట్ పడటంతో సంయుక్త పేరు తెలుగులో బాగా వినపడింది. అదే క్రేజ్ తో సాయి తేజ్ తో విరూపాక్ష సినిమా చేయగా అందులో ఆమె నటనతో కూడా మెస్మరైజ్ చేసి ఇంప్రెస్ చేసింది. ఆ స్టార్ హీరో సినిమాపై బడ్జెట్ కోత భారీగానా!? విరూపాక్ష తో టాలీవుడ్ కెరీర్ లో హ్యాట్రిక్ హిట్లు అందుకున్న సంయుక్త అదే క్రేజ్ తో కళ్యాణ్ రామ్ తో మరోసారి డెవిల్ ఛాన్స్ అందుకుంది. అయితే ఆ సినిమా కథ బాగున్నా ఎగ్జిక్యూషన్ విషయంలో లోపం వల్ల మిస్ ఫైర్ అయ్యింది. సినిమా వర్క్ అవుట్ కాకపోయినా సంయుక్త తన పోర్షన్ వరకు న్యాయం చేసింది. డెవిల్ ముందు సార్ అంటూ మరో సూపర్ హిట్ కొట్టిన సమ్యుక్త ఆమె సినిమాలో ఉంటే పక్కా హిట్ అనే టాక్ తెచ్చుకుంది. అయితే డెవిల్ తర్వాత మాత్రం లెక్కలు మారాయి. మరి సంయు క్త కాదంటుందో లేకా ఆమె కూడా ఫ్లాపులు ఇస్తుందనో కానీ సంయుక్త చేతిలో ఒక్క తెలుగు సినిమా కూడా లేదు. హిట్టు పడితే ఎలా ఐతే ఎంకరేజ్ చేస్తారో ఫ్లాప్ వస్తే అదే రేంజ్ లో కిందకు పడేస్తారు. పరిశ్రమలో ఇలాంటివి చాలా కామన్ కానీ సంయుక్త మాత్రం మళ్లీ తన సత్తా చాటేందుకు కృషి చేస్తుంది. సినిమా ఛాన్సులు వస్తున్నా ఏది పడితే అది చేయడం కాదు తన స్టామినా ప్రూవ్ చేసే సినిమా చేయాలని అమ్మడు ఫిక్స్ అయ్యింది. ఆ గ్రంథం కోసం తేజ పోరాటం తెలుగులో సంయుక్తకు ఉన్న క్రేజ్ కు ఆమెకు స్టార్ ఛాన్సులు కూడా వస్తాయి. అయితే సంయుక్త మాత్రం కమర్షియల్ సినిమల్లో కూడా తన క్యారెక్టరైజేషన్ బాగుండాలని చెబుతుందట. అందుకే ఆమెకు వెంట వెంట ఛాన్సులు రావట్లేదని తెలుస్తుంది. ప్రస్తుతం మాతృ భాష మలయాళంలోనే సినిమాలు చేస్తున్న సంయుక్త కచ్చితంగా తెలుగులో మళ్లీ కంబ్యాక్ ఇస్తుందని ఆమె ఫ్యాన్స్ కోరుతున్నారు.

## ధోని యూఎస్ వస్తాడు.. రోహిత్ సంచలన వ్యాఖ్యలు! వికెట్ కీపర్‌గా అతడే..

టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ ప్రస్తుతం ఐపీఎల్-2024తో బిజీగా ఉన్నాడు. ముంబై ఇండియన్స్‌కు ఐదుసార్లు టైటిల్ అందించిన హిట్‌మ్యాన్ ఈసారి మాత్రం కేవలం ఆటగాడిగా బరిలోకి దిగుతున్నాడు.ఫ్రాంఛైజీ నిర్ణయం మేరకు కెప్టెన్‌గా బాధ్యతలు చేపట్టిన హార్దిక్ పాండ్యా సారథ్యంలో ఆడుతున్నాడు.ఇక ఈ సీజన్‌లో ఇప్పటి వరకు రోహిత్ శర్మ ఆరు మ్యాచ్‌లు ఆడి 261 పరుగులు చేశాడు. ఇందులో ఓ సెంచరీ(105×) కూడా ఉండటం విశేషం. ఇదిలా ఉంటే.. ఆట నుంచి విరామం దొరికిన సమయంలో రోహిత్ శర్మ క్లబ్ ప్రైరీ ఫైర్ పాడ్‌కాస్ట్‌లో భాగంగా మాజీ క్రికెటర్లు మైకేల్ వాన్, ఆడం గిల్ క్రిస్ట్‌లతో సరదాగా ముచ్చటించాడు.ధనాధన్ ధోని యూఎస్ వస్తాడుఈ సందర్భంగా ఐపీఎల్-2024లో అదరగొడుతున్న టీమిండియా దిగ్గజ కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోని గురించి రోహిత్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. "టీ20 ప్రపంచకప్‌లో ఆడేందుకు ఎంఎస్ ధోనిని ఒప్పించడం కష్టం.ఇప్పటికే తను కాస్త అనారోగ్యంతో ఉన్నాడు. బాగా అలసిపోయాడు. అతడు యూఎస్‌కు రావడమైతే ఖాయం. కానీ అక్కడ గోల్ఫ్ ఆడతాడు. ఇటీవలి కాలంలో ధోని గోల్ఫ్‌పైనే ఎక్కువగా దృష్టి పెట్టాడు" అని రోహిత్ పేర్కొన్నాడు.ఏదేమైనా ముంబై ఇండియన్స్‌తో మ్యాచ్‌లో ఈ సీఎస్‌కే స్టార్ నాలుగు బంతుల్లోనే 20 రన్స్ రాబట్టిన తీరు అమోఘమని కొనియాడాడు.

## మిరాయ్ గ్లింప్స్.. ఆ గ్రంథం కోసం తేజ పోరాటం



సంక్రాంతికి హనుమాన్ తో వచ్చి బ్లాక్ బస్టర్ హిట్ అందుకున్న యంగ్ హీరో తేజ సజ్జా.. ప్రస్తుతం కార్తీక్ ఘట్టమనేనితో సినిమా చేస్తున్న విషయం తెలిసిందే. సూర్య వర్సెస్ సూర్య, ఈగల్ వంటి డిఫరెంట్ మూవీస్ తో తెలుగు ప్రేక్షకులను అలరించిన ఆయన.. ఇప్పుడు మరో సరికొత్త కథతో రానున్నారు. ఇటీవల ఈ మూవీ ప్రీ లుక్ పోస్టర్ రిలీజ్ చేసి.. ఒక యోధుడి గొప్ప సాహసం అంటూ మంచి బజ్ క్రియేట్ చేశారు. ఈ మూవీ టైటిల్ ను గ్లింప్స్ తో అనౌన్స్ చేస్తామని ప్రకటించిన మేకర్స్.. నేడు చెప్పినట్లే రివీల్ చేశారు. పాన్ ఇండియా లెవెల్ తో తెరకెక్కుతున్న ఈ సినిమాలో తేజ సూపర్ యోధుడిగా కనిపించనున్నారు. ఎప్పటి నుంచో ప్రచారంలో ఉన్న టైటిల్ మిరాయ్ నే ఫిక్స్ చేశారు. వచ్చే ఏడాది ఏప్రిల్ 18వ తేదీన ఈ మూవీ రిలీజ్ చేయనున్నట్లు వెల్లడించారు. 2డీ అండ్ 3డీలో రిలీజ్ చేస్తామని అనౌన్స్ చేశారు. ఇక ఈ మూవీ టైటిల్ మిరాయ్ అంటే ఫ్యూచర్ అని అర్థం. మౌర్య సామ్రాజ్యానికి రాజు అయిన అశోకుడు కళింగ యుద్ధం తర్వాత పశ్చాతాపంతో యోగిగా మారుతాడు. అయితే అశోకుడిని యోగిగా మార్చిన ఒక అపార గ్రంథం ఆపదలో ఉంటుంది. ఇక ఆ గ్రంథాన్ని దక్కించుకోవడం కోసం దుండగులు చాలా ప్రయత్నిస్తుంటారు. దాన్ని కాపాడేందుకు యోధుడు తేజ సజ్జా రంగంలోకి దిగుతాడు. ఆ అపార గ్రంథం కోసం జరిగే పోరాటమే ఈ సినిమా కథగా గ్లింప్స్ ద్వారా అర్థమవుతోంది. అయితే గ్లింప్స్ లో తేజ సజ్జా స్టైలిష్ మేక్ ఓవర్ తో అద్భుతంగా కనిపిస్తున్నారు. మరో సక్సెస్ ను తేజ అందుకోబోతున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఈ గ్లింప్స్ సోషల్ మీడియాలో ఫుల్ వైరల్ గా మారింది. గ్లింప్స్ గూస్ బంప్స్ తెప్పిస్తుందని నెటిజన్లు చెబుతున్నారు. కర్రసాముతో పాటు ఇతర విద్యల్లో తేజ ట్రైనింగ్ తీసుకున్నట్లు అర్థమవుతోందని అంటున్నారు. తేజకు ఆ రోల్ పర్ఫెక్ట్ గా సూట్ అయిందని చెబుతున్నారు. గ్లింప్స్ లో కార్తీక్ ఘట్టమనేని హార్డ్ వర్క్ బాగానే కనిపిస్తుందని అంటున్నారు. గౌర హరి బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అదిరిపోయిందని, వీఎఫ్ ఎక్స్ వర్క్ క్వాలిటీగా ఉందని చెబుతున్నారు. రితికా నాయక్ ఈ సినిమాలో హీరోయిన్ గా నటిస్తుండగా.. మంచు మనోజ్ విలన్ గా కనిపించబోతున్నట్లు సమాచారం. భారీ బడ్జెట్ తో పీపుల్ మీడియా ఫ్యాక్టరీ నిర్మిస్తున్న ఈ సినిమా.. భారతీయ భాషలతో పాటు ఇతర దేశాల్లో కూడా విడుదల అవ్వనుంది. మరి ఈ మూవీ ఎలాంటి సంచలనం సృష్టిస్తుందో వేచి చూడాలి.

## రూ.20 కోట్ల బడ్జెట్ మూవీ రిలీజ్ కి 20 వేల థియేటర్లు!

భారీ బడ్జెట్ సినిమాలు డిజాస్టర్ లుగా మిగలడం, చిన్న బడ్జెట్ సినిమాలు వందల కోట్ల వసూళ్లు సాధించడం మనం అప్పుడప్పుడు చూస్తూ ఉంటాం. వందల కోట్ల బడ్జెట్ తో రూపొందిన సినిమాలు వందల కోట్ల వసూళ్లు రాబడితే పెద్ద విషయం ఏమీ కాదు. కానీ పది లేదా ఇరవై కోట్ల బడ్జెట్ తో రూపొందిన సినిమాలు వందల కోట్లు వసూళ్లు చేస్తే అది అసలైన విజయం.అలాంటి విజయం 12బిష్త్ర ఫెయిల్ సినిమాకు దక్కింది. కేవలం రూ.20 కోట్ల బడ్జెట్ తో రూపొందిన ఈ సినిమా థియేట్రికల్, నాన్ థియేట్రికల్ రైట్స్ ద్వారా వంద కోట్లకు పైగానే నిర్మాతలకు తెచ్చి పెట్టింది. ఇప్పుడు మరో అరుదైన ఘనతను ఈ సినిమా దక్కించుకుంది.ఇండియన్ సినిమాలు చైనాలో చాలా అరుదుగా విడుదల అవుతూ ఉంటాయి. భారీ యాక్షన్ సినిమాలు లేదంటే ప్రత్యేకమైన సినిమాలు మాత్రమే చైనాలో విడుదల అవ్వడం మనం చూశాం. అయితే ఈసారి 12బిష్త్ర ఫెయిల్ సినిమా చైనా బాక్సాఫీస్ వద్ద సందడికి సిద్ధం అయ్యింది.చైనాలో ఏ సినిమా విడుదల అయినా వేల సంఖ్యల థియేటర్లలో విడుదల అవ్వడం మనం చూస్తూ ఉంటాం. ఇప్పుడు



12బిష్త్ర ఫెయిల్ మూవీ కూడా ఏకంగా 20 వేల థియేటర్లలో విడుదల కాబోతుందట. చిత్ర యూనిట్ సభ్యులు వారం రోజుల పాటు చైనాలో పర్యటించి ఈ సినిమా ప్రమోషన్ లో పాల్గొనబోతున్నారు.ఈ సినిమాకు చైనాలో హిట్ టాక్ వస్తే కచ్చితంగా ఇక్కడ విడుదల అయిన వసూళ్లకు మూడు నాలుగు రెట్లు అధికంగా వసూళ్లు నమోదు అయ్యే అవకాశాలు ఉన్నాయి. విజువల్స్ పరంగా గ్రాండ్ గా ఉండకున్నా కూడా ఎమోషన్ మరియు పాయింట్ పరంగా చైనా వారిని మెప్పించే విధంగా 12బిష్త్ర ఫెయిల్ మూవీ ఉంటుందని, కనుక కచ్చితంగా అక్కడ భారీ వసూళ్లు నమోదు అయ్యే అవకాశం ఉందని బాక్సాఫీస్ వర్గాల వారు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

## మీరు డెంగ్యూ జ్వరంతో బాధ పడుతుంటే ఈ ఆహారాలు తినండి.. త్వరగా కోలుకోండి...

ప్రస్తుతం చాలా మంది డెంగ్యూ జ్వరంతో బాధపడుతున్నారు. డెంగ్యూ జ్వరం దోమల ద్వారా వ్యాపిస్తుంది. భారతదేశంలోని అన్ని ప్రాంతాలలో, పిల్లల నుండి పెద్దల వరకు ఈ డెంగ్యూ బారిన పడి ఆసుపత్రిలో చేరి చికిత్స పొందుతున్నారు. చికిత్స చేయకుండా వదిలేస్తే, డెంగ్యూ జ్వరం తీవ్రమౌతుంది మరియు ప్రాణాంతకం కూడా కావచ్చు. డెంగ్యూ జ్వరం ఎర్ర రక్త కణాల ఉత్పత్తిని తగ్గిస్తుంది



మరియు ఎర్ర రక్త కణాలను వేగంగా నాశనం చేస్తుంది.నివారం ఇవి దానం చేస్తే అనారోగ్య సమస్యలు దరి చేరవు.సంపద పెరుగుతుంది.! ఫలితంగా శరీరంలోని అన్ని భాగాలకు ఆక్సిజన్‌ను చేరవేసే ప్రోటీన్ అయిన హిమోగ్లోబిన్ బాగా తగ్గిపోయి హిమోగ్లోబిన్ లోపం ఏర్పడి రక్తహీనతకు కారణమవుతుంది. డెంగ్యూ వ్యాధిగ్రస్తులు రక్తహీనతకు గురైతే, పరిస్థితి మరింత దిగజారుతుంది. కాబట్టి డెంగ్యూ జ్వరంతో బాధపడేవారు శరీరంలో హిమోగ్లోబిన్ పరిమాణం తగ్గకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. అందుకోసం కొన్ని ఆహారాలు తీసుకోవాలి. ఈ విధంగా సేవించినప్పుడు, ఎర్ర రక్త కణాల సంఖ్య తగ్గదు మరియు డెంగ్యూ నుండి త్వరగా కోలుకోవడానికి సహాయపడుతుంది. అలాంటి ఆహారాలు ఏమిటో ఇప్పుడు చూద్దాం. 1. ఐరన్ రిచ్ ఫుడ్స్ తాగడం వల్ల కిడ్నీలో రాళ్లు తొలగిపోతాయా? దీనికి సంబంధించిన నిజమెంతో తెలుసుకోండి.. డెంగ్యూ జ్వర పీడితులు ముందుగా ఐరన్ అధికంగా ఉండే పండ్లు మరియు కూరగాయలను తీసుకోవాలి. ఎర్ర రక్త కణాల ఉత్పత్తికి ఇనుము చాలా ముఖ్యమైన పోషకం. మాంసం, చేపలు, బీన్స్, ఆకుకూరలు, పప్పులు, ఖర్జూరం మొదలైన వాటిలో ఈ ఐరన్ పుష్కలంగా ఉంటుంది. కాబట్టి ఈ రకమైన ఆహారాలను రోజువారీ ఆహారంలో చేర్చుకోవాలి. 2. విటమిన్ సి అధికంగా ఉండే ఆహారాలు విటమిన్ సి పుష్కలంగా ఉన్న ఆహారాలు డెంగ్యూ నుండి త్వరగా బయటపడటానికి సహాయపడతాయి. ఎందుకంటే విటమిన్ సి ఐరన్ శోషణకు సహాయపడుతుంది. విటమిన్ సి రోగనిరోధక శక్తిని బలోపేతం చేయడానికి మరియు ఇన్ఫెక్షన్లను వేగంగా ఎదుర్కోవడానికి కూడా సహాయపడుతుంది. కాబట్టి విటమిన్ సి పుష్కలంగా ఉండే సిట్రస్ ఫ్రూట్స్, కివీ, బెర్రీలు, బ్రకోలీ, టొమాటోలు మొదలైన వాటిని ఎక్కువగా తీసుకోవాలి. డెంగ్యూ నివారణకు అల్లం రసం, పసుపు పాలు మరియు ఇతర సాంప్రదాయ ఇంటి నివారణలు! 3. ఫోలేట్ అధికంగా ఉండే ఆహారాలు ఫోలేట్ డెంగ్యూ నుండి త్వరగా కోలుకోవడానికి సహాయపడుతుంది. ఇది కూడా ః విటమిన్ ఫోలేట్ ఎర్ర రక్త కణాలు మరియు తెల్ల రక్త కణాల ఉత్పత్తికి అవసరమైన పోషకం. అదనంగా, ఫోలేట్ రోగనిరోధక వ్యవస్థను బలపరుస్తుంది మరియు వేగంగా నయం చేయడంలో సహాయపడుతుంది. ఈ ఫోలేట్ పోషకం ఆకుకూరలు, బీన్స్ మరియు చిక్కుళ్ళలో కనిపిస్తుంది. కాబట్టి డెంగ్యూ వ్యాధిగ్రస్తులు ఈ రకమైన ఆహారాన్ని తప్పనిసరిగా తీసుకోవాలి. 4. విటమిన్ ః12 ఆహారాలు డెంగ్యూ నుండి త్వరగా కోలుకోవడానికి విటమిన్ బి 12 సమృద్ధిగా ఉండే ఆహారాలు ముఖ్యమైన పోషకాలు. ఇది ఆఔం సంశ్లేషణ, ఎర్ర రక్త కణాల ఉత్పత్తి మరియు నరాల పనితీరులో కూడా సహాయపడుతుంది. ఈ విటమిన్ బి12 పోషకం మాంసం, పౌల్ట్రీ, చేపలు మరియు పాల ఉత్పత్తులలో లభిస్తుంది. కాబట్టి డెంగ్యూ జ్వరంతో బాధపడేవారు త్వరగా కోలుకోవడానికి రోజూ ఈ రకమైన ఆహారం తీసుకోవాలి. 5. ప్రోటీన్ ఆహారాలు కండరాల బలం మరియు పెరుగుదలకు ప్రోటీన్ చాలా ముఖ్యమైన పోషకం అని మనందరికీ తెలుసు. డెంగ్యూ జ్వరం సోకితే కండరాల కణజాలం బాగా దెబ్బతింటుంది. అందువల్ల, కండరాల కణజాలంలో గాయాలను సరిచేయడానికి మరియు దాని బలాన్ని కాపాడుకోవడానికి ప్రోటీన్ చాలా అవసరం. అదనంగా, ప్రోటీన్ రోగనిరోధక శక్తిని బలోపేతం చేయడానికి సహాయపడుతుంది.

## బెల్లంకొండ కూడా దెయ్యం వెంట పడ్డాడు




ఈ మధ్యకాలంలో టాలీవుడ్ లో సస్పెన్స్ థ్రిల్లర్, హర్రర్, క్రైమ్ జోనర్స్ ట్రెండ్ నడుస్తోంది. చిన్న హీరోల నుంచి స్టార్స్ వరకు అందరూ ఈ జోనర్ లో కథలని ట్రై చేస్తున్నారు. కొంతమంది అయితే బిగ్ హిట్స్ అందుకుంటున్నారు. నిఖిల్ సిద్ధార్థ్ ఎక్కడికిపోతావు చిన్నవాడా అంటూ హర్రర్ జోనర్ లో మూవీ చేసి హిట్ కొట్టాడు. అలాగే సాయి తేజ్ థ్రిల్లర్ జోనర్ లో విరూపాక్ష మూవీతో బ్లాక్ బస్టర్ అందుకున్నాడు. ప్రస్తుతం మెగాస్టార్ విశ్వంభర ఫాంటసీ థ్రిల్లర్ జోనర్ లో చేస్తున్నాడు.విశ్వక్ సేన్ కూడా థ్రిల్లర్ జోనర్ లో మూవీస్ చేస్తున్నాడు. ఇప్పుడు ఇలాంటి హర్రర్ థ్రిల్లర్ జోనర్ లోకి మరో యంగ్ హీరో వస్తున్నాడు. బెల్లంకొండ సాయిశ్రీనివాస్ తాజాగా కొత్త సినిమాని ఎనౌన్స్ చేశాడు. కౌశిక్ అనే కొత్త దర్శకుడితో ఈ సినిమా తెరకెక్కనుంది. కంప్లీట్ హర్రర్ థ్రిల్లర్ జోనర్ లో ఈ మూవీ తెరకెక్కుతోందని తెలుస్తోంది. మూవీ కాన్సెప్ట్ పోస్టర్ ని రిలీజ్ చేసి సినిమా ఎనౌన్స్ చేశారు.చీకటి, వెలుగల మధ్య జరిగే యుద్ధంగా ఈ కథాంశం ఉండబోతోందని తెలుస్తోంది. పోస్టర్ బట్టి కంటెంట్ కొత్తగానే ఉండబోతోందని స్పష్టం అవుతోంది. ఇప్పటివరకు కమర్షియల్, యాక్షన్ సినిమాలతో సత్తా చాటిన బెల్లంకొండ శ్రీనివాస్ ఈ సారి మాత్రం అవుట్ ఆఫ్ ది బౌండరీ కథతో ఈ కొత్త చిత్రం చేస్తున్నాడని తెలుస్తోంది. తేజ్ విరూపాక్ష తరహాలో ఇది కూడా పీరియాడిక్ హర్రర్ థ్రిల్లర్ గా ఉంటుందేమో అనేది చూడాలి.లీక్స్ ప్రకారం అయితే బెల్లంకొండ హీరో దెయ్యంపై రివేంజ్ తీర్చుకునే కాన్సెప్ట్ తో సినిమా ఉంటుందని సమాచారం. సినిమాలో దెయ్యాలు ఆత్మలు అంటూ పర్ఫెక్ట్ హారర్ ఎలిమెంట్స్ గట్టిగానే ఉండబోతున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం బెల్లంకొండ శ్రీనివాస్ సాగర్ కె చంద్ర దర్శకత్వంలో టైసన్ నాయుడు అనే మూవీ చేస్తున్నాడు.ఈ సినిమా షూటింగ్ ప్రస్తుతం చివరి దశకు చేరుకుంది, యాక్షన్ కామెడీ జోనర్ లో ఈ సినిమా ఉండబోతోందని గతంలో వచ్చిన గ్లింప్స్ బట్టి తెలుస్తోంది. హిందీలో చేసిన ఛత్రపతి డిజాస్టర్ తర్వాత చాలా గ్యాప్ తీసుకొని బెల్లంకొండ సాయి శ్రీనివాస్ బ్యాక్ తూ బ్యాక్ సినిమాలు లైన్ లో పెట్టాడు. టైసన్ నాయుడు షూటింగ్ దశలో ఉండగానే ఇప్పుడు హర్రర్ థ్రిల్లర్ జోనర్ మూవీని ఎనౌన్స్ చేశాడు. త్వరలో ఈ సినిమా పట్టాలెక్కనుందని తెలుస్తోంది. మరి ఈ జోనర్ మూవీ బెల్లంకొండ శ్రీనివాస్ కి ఎలాంటి హిట్ ఇస్తుందనేది చూడాలి.

## పీల్చి పిప్పిచేయాలని చూస్తున్నారు.. మా భయం అదే!

ఐపీఎల్ ఫ్రాంఛైజీ చెన్నై సూపర్ కింగ్స్ గురించి బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు ఆపరేషన్స్ చైర్మన్ జలాల్ యూనస్ సంచలన వ్యాఖ్యలు చేశాడు. ముస్తాఫిజుర్ రహ్మాన్ సేవలను వందకు వంద శాతం ఉపయోగించుకోవాలని సీఎస్‌కే భావిస్తోందని..దాని వల్ల తాము నష్టపోయే పరిస్థితి వస్తుందన్నాడు.అదే విధంగా.. ఇప్పటికే ముస్తాఫిజుర్ తానేంటో అంతర్జాతీయ స్థాయిలో నిరూపించుకున్నాడని.. అతడు కొత్త ఐపీఎల్‌లో కొత్త నేర్చుకునేది ఏమీ లేదని యూసన్ ఘాటు వ్యాఖ్యలు చేశాడు. కాగా ఐపీఎల్-2024 మినీ వేలంలో భాగంగా సీఎస్‌కే రూ. 2 కోట్ల కనీస ధరకు బంగ్లాదేశ్ పేసర్ ముస్తాఫిజుర్ రహ్మాన్‌ను కొనుగోలు చేసింది.ఫ్రాంఛైజీ తన మీద పెట్టుకున్న నమ్మకాన్ని నిజం చేస్తూ ముస్తాఫిజుర్ అద్భుత ప్రదర్శనతో ఆకట్టుకుంటున్నాడు. ఇప్పటి వరకు ఆడిన ఐదు మ్యాచ్‌లలో కలిపి 10 వికెట్లు తీశాడు. చెన్నై విజయాల్లో తన వంతు పాత్ర పోషిస్తున్నాడు.ఇదిలా ఉంటే.. బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు ముస్తాఫిజుర్ రహ్మాన్‌కు కేవలం మే 1 వరకే ఐపీఎల్‌లో ఆడేలా నిరభ్యంతర ధ్రువీకరణ పత్రం(నో ఆబ్జక్షన్ సర్టిఫికెట్) జారీ చేసింది. జింబాబ్వేతో సిరీస్ నాటికి తిరిగి రావాలని నిబంధన విధించింది.అయితే, సీఎస్‌కే మాత్రం ఒకరోజు గడువు పొడిగించాలని విజ?ప్తి చేసింది. మే 1న పంజాబ్ కింగ్స్‌తో మ్యాచ్ అనంతరం అతడిని రిలీజ్ చేయాలని భావిస్తున్నట్లు బీసీబీకి ప్రతిపాదనలు పంపింది. ఇందుకు బీసీబీ అంగీకరించినట్లు సమాచారం.ఈ నేపథ్యంలో యూనస్ బంగ్లా మీడియా 'డైలీ స్టార్'తో మాట్లాడుతూ.. "మే 1 వరకు ముస్తాఫిజుర్ ఐపీఎల్‌లో ఆడేందుకు అనుమతించాం. అతడు మే 2న తిరిగి వస్తాడు. ఆ మరుసటి రోజు నుంచి అతడు బంగ్లా జట్టుకు అందుబాటులో ఉంటాడు.అయినా.. ముస్తాఫిజుర్ ఐపీఎల్‌లో ఆడటం ద్వారా కొత్తగా నేర్చుకునేది ఏమీ ఉండదు. అతడు నేర్చుకునే దశ పూర్తైంది. నిజానికి చాలా మంది అతడిని చూసే



నేర్చుకుంటున్నారు. ఐపీఎల్‌లో ఆడించడం ద్వారా బంగ్లాదేశ్‌కు ఒరిగేదేమీ లేదు.పీల్చి పిప్పిచేయాలని చూస్తున్నారు.. మా బాధ మాది!మా ఆందోళనంతా ముస్తాఫిజుర్ ఫిట్‌నెస్ గురించే! వాళ్లు అతడి నుంచి 100 శాతం ఎఫర్ట్ రాబట్టాలని చూస్తున్నారు. అతడి ఫిట్‌నెస్ గురించి వాళ్లకెందుకు పట్టింపు ఉంటుంది. మాకు మాత్రం అతడు ముఖ్యం. అందుకే తనని వెనక్కి రప్పిస్తున్నాం.కేవలం జింబాబ్వేతో సిరీస్‌లో ఆడేందుకే కాదు.. అతడిపై పనిభారం తగ్గించేందుకు కూడా ఈ నిర్ణయం తీసుకున్నాం" అని చెప్పుకొచ్చాడు. కాగా యూనస్ వ్యాఖ్యలపై భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.ఐపీఎల్‌లో తమ ఆటగాడిని వాడుకుంటున్నారని బాధపడే బదులు అతడిని మొత్తానికే పంపకుండా ఉండే బాగుండేదని యూనస్‌కు చురకలు అంటిస్తున్నారు సీఎస్‌కే ఫ్యాన్స్. ఫ్రాంఛైజీ క్రికెట్‌లో డబ్బు కోసమే అందరూ ఆడతారని.. అలాంటపుడు వేలంలోకి రాకుండా ముస్తాఫిజుర్‌ను ఆపాల్సిందని కామెంట్లు చేస్తున్నారు. కాగా మే 3 - 12 వరకు బంగ్లాదేశ్ స్వదేశంలో జింబాబ్వేతో టీ20 సిరీస్‌లో తలపడనుంది.

# నిర్లక్ష్యపు డ్రైవింగ్ తో ప్రమాదానికి గురైన వానరం (కోతి)



నర్సాపూర్ (ప్రస్థానం న్యూస్)రోడ్లపై నిర్లక్ష్యంగా వాహనాలను నడపడం ద్వారా ఏడాదికి వందల మూగజీవాలు ప్రమాదానికి గురై మృతి చెందుతున్నాయి. కౌడిపల్లి మండలం సమీపంలోని ధర్మసాగర్ గేటు వద్ద గుర్తుతెలియని వాహనం ఒక వానరాన్ని(కోతినీ) ఢీకొట్టుకు వెళ్ళిపోయింది. గుర్తుతెలియని వాహనం ఢీకొట్టడంతో తేలిక లేక సుమారుగా 5 నిమిషాలపాటు హేమరిచిపోయింది. అది గమనించిన స్థానికులు (కోతికి)వానరానికి నీళ్లు తాగించడంతో కాస్త సమయానికి తిరిగి కోలుకొని మిగతా వానర సైన్యంలో చేరిపోయింది. ఇదంతా గమనిస్తున్న స్థానికులు రోడ్లపై నిర్లక్ష్యంగా వాహనాలు నడపడం వలనే మూగజీవాలు ప్రమాదాలకు గురవుతున్నాయన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి పక్షాన మొదటి నామినేషన్ సెట్ దాఖలు?

మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్, డిసిసి అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, నర్సాపూర్ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి?

కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్



నర్సాపూర్ (ప్రస్థానం న్యూస్)మెదక్ ఎంపీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ నామినేషన్ పత్రాలను ముందుగా పట్టణంలోని దత్తాత్రేయుని దేవాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం నీలం మధు ముదిరాజ్ పక్షాన ఎన్నికల రిటర్నింగ్ అధికారి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ కు నామినేషన్ పత్రాలను అందజేసిన మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్, డిసిసి అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి.

# మెదక్ పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీకే పట్టం కడుతామంటున్న గిరిజనులు?

రఘునందన్ రావ్పకు గిరిజనుల పూర్తి మద్దతు



నర్సాపూర్ (ప్రస్థానం న్యూస్)శివ్వంపేట మండలం భీమ్లా తాండ గ్రామపంచాయతీ శంకర్ తండాలో భారతీయ జనతా పార్టీ మెదక్ ఎంపీ అభ్యర్థి శ్రీ మాధవనేనీ రఘునందన్ రావుకు మద్దతుగా భారతీయ జనతా పార్టీ మండల ప్రధాన కార్యదర్శి అశోక్ సాదుల ఆధ్వర్యంలో ప్రచారం చేయడం జరిగింది. ఈ సందర్భంగా అశోక్ సాదుల మాట్లాడుతూ మన దేశానికి రాష్ట్రపతిగా ఒక గిరిజన మహిళ అయిన ద్రౌపది ముర్మును రాష్ట్రపతిని చేయడం జరిగిందని, అలాగే సమ్మక్క సారక్క గిరిజన విశ్వవిద్యాలయంను కట్టించి గిరిజనుల అభివృద్ధికి భారతీయ జనతా పార్టీ కృషి చేస్తుందని అన్నారు. ఈసారి మెదక్ పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపికి ఓట్లు వేసి రఘునందన్ రావును గెలిపిస్తామని గిరిజనులు తెలిపారు. ఈ కార్యక్రమంలో బూత్ అధ్యక్షులు రాజు నాయక్, శంకర్ నాయక్, నవీన్ నాయక్, శంకర్, భీమా, తదితరులు పాల్గొన్నారు.

# జపాన్‌లో భూకంపం.. 9 మందికి గాయాలు

టోక్యో: జపాన్‌లో ఇవాళ బలమైన భూకంపం నమోదు అయ్యింది. సౌత్‌వెస్ట్ ప్రాంతంలో ఆ ప్రకంపన వచ్చింది. ఈ భూకంపం వల్ల సుమారు 9 మంది స్వల్పంగా గాయపడ్డారు. దాని ధాటికి నీటి పైపులు డ్యామేజ్ అయ్యాయి. కొన్ని చోట్ల కొండచరియలు విరిగిపడ్డాయి. అయితే సునామీ వచ్చే ప్రమాదం ఏమీ లేదని అధికారులు చెప్పారు. షికోకో దీవికి పశ్చిమ దిక్కున 6.6 తీవ్రతో భూకంపం నమోదు అయ్యింది. షికోకు, క్యుషు దీవుల మధ్య భూకంప కేంద్రం ఉన్నట్లు భావిస్తున్నారు. సముద్ర ఉపరితలానికి 50 కిలోమీటర్ల లోతులో భూకంపం నమోదు అయ్యింది. షికోకు రైల్వే సర్వీసలను కొన్ని ప్రాంతాల్లో రద్దు చేశారు. ఇకాటా న్యూక్లియర్ కాంప్లెక్స్ వద్ద విద్యుత్త సరఫరాలో అంతరాయం ఏర్పడింది. సుకుమో ప్రాంతంలో సుమారు 23 మందిని పాక్షికంగా తరలించారు. ఇవాళ భూకంపం వచ్చిన ప్రాంతంలో రానున్న 30 ఏళ్లలో రిక్టర్ స్కేల్‌పై 8 తీవ్రతతో భూకంపం వచ్చే అవకాశాలు ఉన్నట్లు అధికారులు అంచనా వేశారు

# నిప్పుల కొలిమిలా తెలంగాణ

మండుటెండలతో భీతిల్లుతున్న ప్రజలు



ఆదిలాబాద్,ఏప్రిల్18: మండుటెండలతో తెలంగాణ జిల్లాలు నిప్పుల కొలిమిగా తయార య్యాయి. భానుడి ప్రతాపానికి ప్రజలు విలవిల్లాడుతున్నారు. ఏప్రిల్‌లోనే ఎండలు అధికంగా ఉండడంతో వచ్చే నెలలో పరిస్థితిని ఊహించుకుని జనం భీతిల్లుతున్నారు. వారం రోజులుగా ఉష్ణోగ్రతలు గరిష్ఠం 42 డిగ్రీల మధ్య నమోదవుతున్నాయి. దీంతో ప్రధాన రహదారులు, వీధులన్నీ బోసిపోయి కర్ఫ్యూను తలపిస్తున్నాయి. ఉపాధిహామీ, ఇతరత్రా పనులకు వెళ్లే కూలీలు ఎండ వేడిమికి తాళలేక ఇబ్బందులు పడుతున్నారు. తీవ్ర ఎండలకు తోడు వేడిగాలులు వీస్తుండడంతో జనం ఆందోళన చెందుతున్నారు. రోజురోజుకు అధికమవుతున్న ఉష్ణోగ్రతలతో నిప్పుల కుంపటిని తలపిస్తోంది. మధ్యాహ్నం 11 గంటల తర్వాత జనం బయటకు రావాలంటే బెంబేలెత్తుతున్నారు. సాయంత్రం 6 గంటల వరకు కూడా ఎండతీవ్రత తగ్గకపోవడంతో ప్రజలు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. వారం రోజుల నుంచి జిల్లాలో ఉష్ణోగ్రతలు పెరుగుతూ వస్తున్నాయి. రోడ్లపై చిరువ్యాపారులు సైతం సూర్యుడి ధాటికి బయటకు రావడం లేదు. వేసవి తాపం నుంచి ఉపశమనం పొందేందుకు జనం శీతలపానీయాలు సేవిస్తున్నారు. దీంతో జ్యూస్‌పాయింట్లు కిక్కిరిసి కనిపిస్తున్నాయి. ఝానుడి భగభగలకు జనం ఇంటికే పరిమితమవుతున్నారు. . పగటి ఉష్ణోగ్రతలు పెరిగిపోతుండడంతో ఏసీలు, కూలర్ల వాడకం పెరిగిపోయింది. కొందరు పాత వాటిని బయటకు తీసి వాడుతుండగా, లేనివారు షాపులకు వెళ్లి కొనుగోలు చేస్తున్నారు. తద్వారా జిల్లాల్లో విద్యుత్ వాడకం పెరుగుతోంది. గతంలో ఎన్నడూ లేని విధంగా ఈసారి ఎండలు తీవ్రరూపం దాల్చుతున్నాయి. ఉదయం 9 గంటల నుంచే ఎండ తీవ్రత అధికంగా ఉంటోంది. ఇక మధ్యాహ్నం పరిస్థితి ఊహికందడం లేదు. మధ్యాహ్నం 12 గంటల సమయంలో నెత్తిమాడు పగిలిపోతుందా అన్నట్లుగా ఎండ తీవ్రత ఉంటోంది. సూర్యుడి ప్రతాపానికి తోడు వడగాల్పులు వీస్తుండడంతో ప్రజలు బయట ఎక్కువ సేపు ఉండలేక పోతు న్నారు. నగరంలో మధ్యాహ్నం రోడ్లు బోసిపోతున్నాయి. తప్పనిసరి పరిస్థితుల్లో బయటకు రావాలను కునే జనం గొడుగులు, టోపీలు, స్కార్ఫ్‌లు ధరిస్తున్నారు. అయినా పలు సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తోందని వాపోతున్నారు. ఎండ తీవ్రత ధాటికి ప్రజలు చల్లటి పానీయాల కోసం పరుగులు తీస్తున్నారు. చెరుకు, నిమ్మకాయ, బత్తాయి, కొబ్బరి బొండాలు, ఇతరత్రా పండ్ల రసాలు అధికంగా సేవిస్తున్నారు. వడగాలులు వీస్తుండడంతో డయేరియా, డీహైడ్రేషన్ లాంటి రోగాల బారిన పడే అవకాశముందని వైద్యులు హెచ్చరి స్తున్నారు. ఎక్కువసేపు ఎండలో ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తున్నారు. ఆదిలాబాద్, వరంగల్, నిజామాబాద్, నల్లగొండ, కరీంనగర్, ఖమ్మం జిల్లాల్లో ఎండల తీవ్రత అధికంగా ఉందని అంటున్నారు. ఈ పరిస్థితి ఇలానే కొనసాగనుంది.

# రేవంత్ కు క్రేజ్...

హైదరాబాద్, ఏప్రిల్ 18 తెలంగాణలో కాంగ్రెస్ పార్టీకి విజయాన్ని సాధించి పెట్టిన రేవంత్ రెడ్డి దేశవ్యాప్తంగా ప్రముఖ నేత అయ్యారు. కాంగ్రెస్ పార్టీ ఆయనతో ఇతర రాష్ట్రాల్లో ప్రచారం చేయించుకునేందుకు షెడ్యూల్ ఖరారు చేస్తోంది. తాజాగా రెండు రోజుల పాటు కేరళలో ప్రచారం చేసేందుకు వెళు తున్నారు. సీఎం రేవంత్రెడ్డికి దేశవ్యాప్తంగా క్రేజ్ పెరుగుతోంది. ప్రత్యర్థులపై కౌంటర్లు, తనదైన శైలిలో సెటైర్లు ఇస్తున్న తీరు ఇతర రాష్ట్రాల ప్రజలనూ ఆకట్టుకుంటోంది. ఈ క్రమంలోనే సోనియా, రాహుల్, ప్రియాంక, ఖర్గే తర్వాత రేవంత్ను కూడా ప్రచారానికి రావాలని సుమారు ఏడు రాష్ట్రాల పీసీసీలు, పలువురు కాంగ్రెస్ ఎంపీ క్యాండిడేట్లు ఆహ్వానిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే కేరళలో కాంగ్రెస్ నిర్వహించే ఎన్నికల ప్రచారంలో పాల్గొననున్నారు. రాష్ట్రంలోనూ కాంగ్రెస్‌అభ్యర్థులు తమ నియోజకవర్గాల్లో క్యాంపెయినింగ్కు రేవంతే రావాలని పట్టుబడ్తున్నారు. కనీసం ఒక్క బహిరంగ సభలోనైనా పాల్గొనాలని కోరుతున్నారు. అప్పుడే తమ గెలుపు ఈజీ అనే ఆలోచనలో అభ్యర్థులున్నారు. దీంతో వచ్చే నెల 11 వరకు రాష్ట్రంలో 50 సభలు,15 రోడ్ షోలకు సీఎం రేవంత్ సిద్ధమయ్యారు.. ఈ నెల 19వ తేదీన మహబూబ్ నగర్, మహబూ బాద్ లో జరిగే బహిరంగ సభల్లో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొంటారు. తెలంగాణలో నాలుగో విడతలో ఎన్నికలు జరగనున్నాయి. ఏప్రిల్ 18వ తేదీ నుంచి నామినేషన్లు ప్రారంభం కానున్నాయి. తెలంగాణలో ప్రచారంతో పాటు తమిళనాడుతో పాటు మొదటి మూడుదశల్లో ఎన్నికలు జరగనున్న రాష్ట్రాల్లోనూ ప్రచారం చేయనున్నారు. తెలంగాణలో ఎన్నికలు ముగిసిన తర్వాత ఇతర రాష్ట్రాల్లో ప్రచారం చేయనున్నారు. తెలంగాణ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టి నతర్వాత రేవంత్ రెడ్డికి పొరుగు రాష్ట్రాల్లోనూ భారీగా ఇమేజ్ పెరిగిపోయింది. ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టక ముందే రేవంత్ కు తెలుగువారిలో మంచి ఆదరణ ఉన్నందున.. కర్ణాటకలో ప్రాచరం చేశారు. పార్లమెంట్ ఎన్నికల్లోనూ రేవంత్ ప్రచారం చేయనున్నారు. ఇక ఏపీలో రేవంత్ రెడ్డి తెర వెనుక అయినా కీలకంగా వ్యవహిరంచి షర్మిలకు మద్దతుగా నిలవాల్సి ఉంది. ఇప్పటికే వైజాగ్ లో నిర్వహిం చిన బహిరంగసభలో రేవంత్ రెడ్డి ప్రసంగించారు. కర్ణాటకలో తొలి విడత ఎన్నికల పోలింగ్ ముగియగానే.. అక్కడి నేతలతో కలిసి ఏపీకి సీఎం రేవంత్ వస్తారని అంటున్నారు. నాలుగైదు సభలకు ఆయన హాజరుకావచ్చన్నది పార్టీ వర్గాలు చెబుతున్న మాట. తమిళనాడు, కర్ణాటక, మహారాష్ట్రలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు మద్దతుగా ఆయన ఎన్నికల ప్రచారం చేయబోతున్నారు.

రేవంత్ రెడ్డి జాతీయ స్థాయిలో ప్రముఖ నేతగా మారారు. ఉత్తరాది రాష్ట్రాల్లోనూ తెలుగువారు ఎక్కువగా ఉన్న చోట రేవంత్ రెడ్డితో ప్రచారం చేయించుకునే అవకాశం ఉంది. ఈ పరిణామం కాంగ్రెస్ పార్టీలో రేవంత్ స్థాయి అంతకంతకూ పెరుగుతున్న పరిణామాన్ని సూచిస్తోంది. ఇప్పటికే రాహుల్ గాంధీకి అత్యంత సన్నిహితునిగా పేరు పడిన రేవంత్ రెడ్డి.. లోక్ సభ ఎన్నికల్లో పార్టీకి పదికిపైగా సీట్లు సాధించి పెడితే.. ఆయన పలుకుబడి హైకమాండ్ వద్ద మరింత గా పెరుగుతుంది. త్వరలో జరగనున్న లోక్ సభ ఎన్నికల ప్రచార ర్యాలీలు, సభల్లో పాల్గొనేందుకు రావాలని సీఎం రేవంత్కు ఇప్పటికే ఏపీ, కర్నాటక, మహారాష్ట్ర, కేరళ పీసీసీల నుంచి ఆహ్వానాలు అందాయి. ఈ మేరకు ఆయన షెడ్యూల్ కూడా ఖరారైంది. తాజాగా, తమిళనాడుతోపాటు గుజ రాత్, బిహార్ పీసీసీల చీఫ్ల నుంచి కూడా ఇన్విటేషన్ వచ్చినట్టు సీఎంవో ధ్రువీకరించింది. ఆయా రాష్ట్రాల పీసీసీలతో పాటు తెలుగు ప్రజలు ఎక్కువగా ఉన్న ఏరియాల్లో పోటీ చేస్తున్న ఎంపీ అభ్యర్థులు కూడా ప్రచారానికి రావాలని రేవంత్ను రిక్వెస్ట్ చేస్తున్నట్టు తెలిసింది.

# బీజేపీ ఎంపీ తన కుమార్తెకు తండ్రని ఆరోపించిన మహిళపై కేసు



లక్నో: బీజేపీ ఎంపీ తన కుమార్తెకు తండ్రని ఒక మహిళ ఆరోపించింది. ఆ ఎంపీ భార్య పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ నేపథ్యంలో ఆ మహిళతో సహా ఆరుగురు వ్యక్తులపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఉత్తరప్రదేశ్‌లోని గోరఖ్‌పూర్ ఎంపీ రవి కిషన్ శుక్లా తన కుమార్తెకు తండ్రి అని అపర్ణా సోని అలియాస్ అపర్ణా ఠాకూర్ ఆరోపించింది. ముంబై పోలీస్ స్టేషన్‌లో దీని గురించి ఆమె ఫిర్యాదు చేసింది. ఏప్రిల్ 15న లక్నోలో మీడియా సమావేశం నిర్వహించడంతోపాటు ఈ విషయాన్ని వెల్లడించింది.కాగా, రవికిషన్ భార్య ప్రీతి శుక్లా మంగళవారం రాత్రి హజ్రత్‌గంజ్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. అండర్ వరల్డ్‌తో సంబంధాలున్నాయంటూ అపర్ణా ఠాకూర్ తనను బెదిరించడంతోపాటు రూ.20 కోట్లు డిమాండ్ చేసినట్లు ఆరోపించింది. డిమాండ్‌ను నెరవేర్చకపోతే తన భర్త రవి కిషన్‌ను తప్పుడు అత్యాచారం కేసులో ఇరికించి ఆయన ప్రతిష్టను దెబ్బతిస్తానని అపర్ణాతోపాటు ఇతరులు తనను బెదిరించినట్లు ఫిర్యాదులో పేర్కొంది. ఈ నేపథ్యంలో అపర్ణా ఠాకూర్, ఆమె భర్త రాజేష్ సోనీ, కూతురు షెనోవా సోనీ, కొడుకు సొనాక్ సోనీ, సమాజ్‌వాదీ పార్టీ నేత వివేక్ కుమార్ పాండేతోపాటు జర్నలిస్టు ఖుర్షీద్ ఖాన్‌పై పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసినట్లు పోలీసులు వెల్లడించారు.

# అణగారిన వర్గాల ఆశాజ్యోతి సర్దార్ గౌతు లచ్చన్న

-నేడు ఆయన వర్ధంతి

గౌతు లచ్చన్న భారతదేశంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ తరువాత సర్దార్ అనే గౌరవం పొందిన ఏకైక వ్యక్తి . లచ్చన్న సాహసానికి, కార్యదక్షతకు మెచ్చి ప్రజలిచ్చిన కితాబే సర్దార్. సర్దార్ గౌతు లచ్చన్న, వి.వి.గిరి, నేతాజి సుభాష్ చంద్రబోస్, జయంతి ధర్మతేజ, మొదలగు అనేకమంది జాతీయ నాయకులతో కలిసి భారత దేశ స్వాతంత్ర్య పోరాటాలలో పాల్గొని, అనేక పర్యాయాలు జైలుకు వెళ్ళాడు. ప్రకాశం పంతులు, బెజవాడ గోపాలరెడ్డి మంత్రివర్గంలో మంత్రి పదవి నిర్వహించిన లచ్చన్న, మద్యపాన నిషేధం విషయంలో ప్రకాశం పంతులుతో విభేదించి, అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టి, ప్రకాశం ప్రభుత్వ పతనానికి కారణభూతుడయ్యాడు. చిన్న రాష్ట్రాలు కావాలన్నాడు. తెలంగాణా కొరకు మర్రి చెన్నారెడ్డితో చేతులు కలిపాడు. తెలంగాణా రాష్ట్ర అవసరాన్ని, ఔచిత్యాన్ని వివరిస్తూ పుస్తకం వ్రాశాడు. ఇందిరాగాంధి అత్యవసర పరిస్థితి విధించినప్పుడు వ్యతిరేకించి, స్వేచ్ఛ కోసం పోరాడాడు. చౌదరి చరణ్ సింగ్, జయప్రకాష్ నారాయణ, మసాని లతో పనిచేశాడు. సర్దార్ గౌతు లచ్చన్న ఉత్తర కోస్తా కళింగసీమలో ఉద్ధానం ప్రాంతాన (నాటి గంజాం జిల్లా) సోంపేట తాలూకాలో బారువా అనే గ్రామంలో 1909 ఆగష్టు 16 వ తేదీన ఒక సాధారణ బీద గౌడ కుటుంబములో గౌతు చిట్టయ్య, రాజమ్మ దంపతులకు 8 వ సంతానంగా పుట్టాడు. లచ్చన్న తాత, తండ్రులు గౌడ కులవృత్తే వారికి కూడుబెట్టేది. ఈతచెట్లను కోత వేసి కల్లు నుత్పత్తి చేయడం, అమ్మడం చుట్టు ప్రక్క గ్రామాల్లో గల కల్లు దుకాణాలకు కల్లు సరఫరా చేయడం వారి వృత్తి. మెట్రిక్యులేషన్ చదువుతుండగానే 21వ ఏట గాంధీజీ పిలుపువిని విద్యకు స్వస్తి చెప్పి స్వాతంత్ర్యోద్యమంలో దూకాడు. 1930 లో మహాత్మాగాంధీ ఉప్పు సత్యాగ్రహానికి పిలుపినిచ్చాడు. దీనికి ప్రభావితుడైన లచ్చన్న బారువా సమీపంలో ఉన్న సముద్రపు నీరుతో ఉప్పు తయారుచేసి ఆ డబ్బుతో ఆ ఉద్యమాన్ని నడిపాడు. విదేశీ వస్తు బహిష్కరణోద్యమంలో పాల్గొని అందరూ చూస్తుండగానే తన విలువైన దుస్తులను అగ్నికి అహుతి చేశాడు. ఉప్పు సత్యాగ్రహంలో పాల్గొంటున్నప్పుడు లచ్చన్నను అరెస్టు చేసి టెక్కలి, నరసన్నపేట సబ్ జైళ్లల్లో నలభై రోజులు ఉంచారు. కోర్టు తీర్పు మేరకు మరో నెల రోజుల శిక్షను అతను బరంపురం జైల్లో అనుభవించవలసి వచ్చింది. వివిధ పార్టీలో పనిచేసిన లచ్చన్న ఆ తరువాత అన్ని రాజకీయ పార్టీలతో తెగతెంపులు చేసుకుని, పార్టీలకు అతీతంగా బడుగు వర్గాల సంక్షేమానికి కృషి చేస్తూ వచ్చాడు. మన దేశంలో సర్దార్లంటే ఇద్దరే.

# కుల నిర్మూలన సంఘం ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిరావు పూలే మరియు డాక్టర్ బి ఆర్ అంబేడ్కర్ ల జయంతి







హైదరాబాద్, వేడుకల సభ సుందరయ్య విజ్ఞాన కేంద్రం షోయబ్ హాల్లో జరిగింది. ఈ సమావేశానికి కులనిర్మూలన సంఘం అధ్యక్షులు వహీద్ అధ్యక్షత వహించారు. సంఘం ఉపాధ్యక్షులు డి జగదీషం స్వాగతం పలికారు. ప్రధాన వక్తలుగా ప్రముఖ రచయిత్రి, ఉద్యమ కారిణి జూపాక సుభద్ర మరియు పూలే అంబేద్కర్ ఆలోచనా సమితి అధ్యక్షులు, అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ ఎం ఎ మాలిక్ గార్లు హాజరై ప్రసంగించారు. అలాగే సంఘం గౌరవ అధ్యక్షురాలు గుత్తా జ్యోత్స్న, సలహాదారులు లక్ష్మీ నాగేశ్వర్, ఉపాధ్యక్షులు జ్యోతి, ప్రధాన కార్యదర్శి కృష్ణ చంద్, కోశాధికారి లక్ష్మీ దేవదత్, సహ కార్యదర్శి ఎం నందకుమార్ కూడా తమ ఆలోచనలను పంచుకున్నారు. సంఘం ఉపాధ్యక్షులు లయన్ డాక్టర్ సూర్యనారాయణ, సయ్యద్ యూసుఫ్ బీ మరియు ఇతర కార్యవర్గ సభ్యులు అందరూ కలిసి ముఖ్యవక్తలు గా పాల్గొన్న అతిథులను శాలువాలు మరియు మెమెంటో లతో సత్కరించారు.సమావేశం అనంతరం అందరూ కలిసి కులం దిష్టి బొమ్మను దహనం చేసి కులం నశించాలంటూ నినాదాలు చేశారు.

# మొదటి రోజు రెండు నామినేషన్లు



నిజామాబాద్, ఏప్రిల్ 18 : పార్లమెంటు ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ గురువారం ప్రారంభం కాగా, నిజామాబాద్ లోక్ సభ నియోజకవర్గానికి సంబంధించి మొదటి రోజు రెండు నామినేషన్లు దాఖలయ్యాయని రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు తెలిపారు. స్వతంత్ర అభ్యర్థిగా రాపెల్లి సత్యనారాయణ, విద్యార్థుల రాజకీయ పార్టీ అభ్యర్థిగా భుక్యానందు నామినేషన్ లు వేశారని వివరించారు.

# ధాన్యం సేకరణకు ఏర్పాట్లు

రైతులకు ఇబ్బంది రాకుండా చర్యలు

సిద్దిపేట,ఏప్రిల్18, జిల్లాలో అవసరమైన ధాన్యం కేంద్రాలను ఏర్పాటు చేసి వడ్లను కొనుగోలు చేయనున్నారు. అయితే ధాన్యం సేకరణకు గన్నీ బ్యాగులు అవసరం ఏటా కనిపిస్తూనే ఉంది. ఇప్పటికే కోతలు మొదలు కాగా ఈ నెలాఖరు, మే నెలలో కేంద్రాల్లోకి ధాన్యం అధికంగా వస్తుంది. అప్పటివరకు గన్నీ బ్యాగులు సరిపడా లేకుంటే ధాన్యం లిఫ్టింగ్‌కు కష్టాలు తప్పేలా లేవు. జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారులు మిల్లర్ల నుంచి పాత గన్నీ బ్యాగులను సేకరించనున్నారు. ఇవి ఇప్పటికే ఒకసారి ఉపయోగించినవి కావడంతో అందులో దెబ్బతిన్నవి ఉంటాయి. కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి మద్దతు ధరకు ధాన్యాన్ని కొంటామని రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రకటించింది. దీంతో యాసంగి ధాన్యం కొనుగోలు విషయంలో కొన్నాళ్లుగా నెలకొన్న అయోమయం నుంచి రైతులు ఊపిరి పీల్చుకున్నారు. మరోవైపు జిల్లా అధికార యంత్రాంగం ధాన్యం కొనుగోళ్ల ఏర్పాట్లపై నిమగ్నమయ్యారు. వారం రోజుల్లో కొనుగోలు ప్రారంభించేందుకు కసరత్తు చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆలస్యంగా వడ్ల కొనుగోలుపై దృష్టి సారించడంతో గన్నీ బ్యాగులకొరత నెలకొన్నది. జిల్లాలో నాట్లు ఆలస్యంగా వేయడంతో కొనుగోలు కేంద్రాలకు పది రోజుల తర్వాత నుంచే ధాన్యం పెద్దఎత్తున రావడం ప్రారంభమవుతుంది. ప్రభుత్వం ఆగమేఘాల మీద ధాన్యం కొనుగోలు చేయాలని చూస్తున్నా ధాన్యం అధికంగా వస్తే లారీలోకి ఏవిధంగా లోడింగ్ చేస్తారన్నది ప్రశ్నార్థకంగా మారింది. జిల్లాలో ఏర్పాటు చేయనున్న కొనుగోలు కేంద్రాలకు పంపిణీ చేస్తే ఏ కేంద్రాలకు సరిపోయేలా లేవు. ధాన్యం కొనుగోలు చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేశాం అని అధికారులు అన్నారు.

**నామినేషన్ దాఖలు చేసిన వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి, ప్రసన్నకుమార్ రెడ్డి**

కోవూరు,కోవూరు నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి నామినేషన్ దాఖలు చేసారు. అభ్యర్థి వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి తో పాటు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాజీ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ టిడిపి జిల్లా అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి దినేష్ రెడ్డి వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డికి మద్దతుగా ఆర్వో కార్యాలయానికి చేరుకున్నారు.. మరోవైపు, కోవూరు వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా నల్లపురెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి 11 గంటల నాలుగు నిమిషాలకు నామినేషన్ దాఖలు చేసారు. యను నేపథ్యంలో ఇదే సమయంలో టిడిపి అభ్యర్థిగా వేమిరెడ్డి ప్రశాంత్ రెడ్డి కూడా ఆర్వో కార్యాలయానికి చేరుకున్నారు...

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY PERUMALLA CHENNAKESHAVULU PRINTED AT UTTEJETHA PRINTERS,H. NO: 46/801BHUDHAWARPETA, KURNOOL DIST,-518001, ANDHRA PRADESH, INDIA . PUBLISHED AT. H.NO 43/217A, NR PETA, KURNOOL DIST, ANDHRA PRADESH, INDIA. EDITOR PERUMALLA CHENNAKESHAVULU RNI NO: APTEL 2020/80757